జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 12 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 14 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిసంశన

**తృణమూల్ కాంగ్రెస్ తీర్మానం.. 180 మంది సంతకాలు**

న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): పార్లమెంటు రెండో దఫా బడ్జెట్ సమావేశాలు మరోసారి వేడెక్కనున్నాయి. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల

మిగతా1 2లో..

## మార్చి నెల నుంచే రైతు భరోసా

**మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటన**

మంచిర్యాల,మార్చి11(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్న రైతులకు శుభవార్త .మార్చి నెల నుంచే రైతు భరోసా నిధులను జమ చేయనున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన

మిగతా 2లో..

## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన
# అవిశ్వాసం

- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా



న్యూఢిల్లీ,మార్చి11(ప్రజాజ్యోతి): లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానెల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి

మిగతా 2లో..

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

**కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని**

**గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం**

**అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి**

**రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు**

**విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని**

**కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు**



తిరువనంతపురం,మార్చి11(ప్రజాజ్యోతి): ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని

మిగతా 2లో..



# తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి

**'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు**

**అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ**

**ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి**

**హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి**

**రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి**

**రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు**

**నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047'

మిగతా 2లో..

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సీఎం రేవంత్, తదితరుల హాజరు

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి,

మిగతా 2లో..

## హర్ముజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

**ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్, పలు నౌకలు ధ్వంసం**

టెహ్రాన్,మార్చి11(ప్రజాజ్యోతి): చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి.



## ఆ ఇద్దరూ బిఆర్ఎస్
# ఎమ్మెల్యేలే

- **కడియం, దానంలకు క్లీన్‌చిట్**
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- తుది తీర్పు వెలువరించిన స్పీకర్
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ



హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం

మిగతా 2లో..

### తాను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు

**స్పీకర్ తీర్పును స్వాగతించిన దానం నాగేందర్**

**నైతిక విలువలు నా ఒక్కడికేనా?**

**స్పీకర్ తీర్పును స్వాగతించిన కడియం శ్రీహరి**

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): తాను బిఆర్ఎస్ ప ఆర్టీ మారలేదని, అలాగే తాను పార్టీ మారానని ఏనాడు పార్టీ నుంచి నోటీసులు రాలేదని ఖైరతాబాద్

మిగతా 2లో..

### ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

**కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కేటీఆర్**

హైదరాబాద్,మార్చి11(ప్రజాజ్యోతి): పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి

మిగతా 2లో..




# సంపాదకీయం

## ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

మొదటిపేజీ తరువాయి..

శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.



## ఆ ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే

మొదటిపేజీ తరువాయి..

ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్,



కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు.

ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

మొదటిపేజీ తరువాయి..

మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోదీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

## తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

మొదటిపేజీ తరువాయి..

బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. భారత ప్రజాస్వామ్యాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. స్పీకర్ ఉద్దేశాలను ఎవరూ తప్పు పట్టాల్సిన అవసరంలేదని అమిత్ షా అన్నారు. స్పీకర్ విధేయతను అనుమానించడం దురదృష్టకరం. స్పీకర్ స్థానం దిశగా ప్రతిపక్షసభ్యులు పేపర్లు విసిరారు. అందరూ లోక్‌సభ నిబంధనలు పాటించాలి. సభలో ఎలా మాట్లాడాలో థరూర్ నేర్పించాలి. కాంగ్రెస్ నేతలకు థరూర్ ఎందుకు హిత బోధ చేయరని అన్నారు. కాంగ్రెస్ నిబంధనలు పార్లమెంటును నడపజాలవు. తప్పులు సరిదిద్దుకొనేందుకు ప్రతిపక్షాలకు అవకాశం వచ్చిందని అమిత్ షా అన్నారు.

## తాను పార్టీ మారలేదు.. కాంగ్రెస్‌లో చేరలేదు

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. స్పీకర్ అనర్హత విషయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని దానం నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా పోటీ చేయడం తన వ్యక్తిగత విషయమని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తున్నానని తెలిపారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఏరోజు పనిచేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తనకు ఎప్పుడూ విప్ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ పరిధిలో తాను ఎక్కడా పొరపాటు చేయలేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ సంచలన తీర్పు వెలువరించారు. రెండు పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇద్దరు సభ్యులు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. 'నేను కేసీఆర్‌కు జవాబుదారీగా ఉంటాను.. ఇన్ని రోజులు నాపై ఫిర్యాదు చేసిన వాళ్ల గురించి మాట్లాడలేదు. నాపై ఏ అధికారంతో ఫిర్యాదు చేశారని ఇప్పుడు అడుగుతున్నాను. నాపై కొందరు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్ పరిధిలో నేను ఏ తప్పూ చేయలేదు. తీర్పు ఎలా ఉన్నా నాకు ఒకే. ఉప ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సిద్ధమే. పాదయాత్ర చేసి మళ్ళీ గెలుస్తాను. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాను. ఉపఎన్నిక వస్తె భయపడేది లేదు. పోటీ చెయ్యడానికి జీనా బితిప సు జీటా. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చెయ్యలేదు. హైదరాబాద్ వాసిగా నాకు ఎప్పటికైనా ఎంపీ అవ్వాలని నా కోరిక.. అందుకే నేను ఎంపీగా పోటీ చేశానని తీర్పు తరవాత మీడియాతో వెల్లడించారు. తనకు క్రమశిక్షణ పరంగా ఏవైనా చర్యలు తీసుకోవాల్సి ఉంటే కెసిఆర్‌కు అధికారం ఉందన్నారు. తనపై కేసు వేయడానికి కౌశిక్ రెడ్డి ఎవరని అన్నారు. తనకు కెసిఆర్ అంటే గౌరవం ఉందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వాగతించారు. ప్రస్తుతం తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నానని స్పష్టం చేశారు.

## మార్చి నెల నుంచే రైతు భరోసా

మొదటిపేజీ తరువాయి..

పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ.. మొత్తం 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి వివరించారు. దీనిని రెండు విడతల్లో పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్చి నెలాఖరులోగా రూ. 4,500 కోట్లు.. మిగిలిన నిధులను ఏప్రిల్ నెలలో జమ చేస్తామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని.. సన్న వడ్లు పండించే 90 శాతం రైతులకు ప్రభుత్వం బోనస్ అందిస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీలపై ఉందన్నారు. గత ప్రభుత్వ తీరును విమర్శిస్తూ.. కమిషన్ల కోసమే ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి కాళేశ్వరాన్ని తెరపైకి తెచ్చారని మంత్రి మండిపడ్డారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల స్థానిక రైతులు పంట నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిసంశన

మొదటిపేజీ తరువాయి..

కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టనుంది. విపక్ష 'ఇండియా' కూటమికి చెందిన 180 మంది ఎంపీలు ఇందుకు సంబంధించిన నోటీసుపై సంతకాలు చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీరిలో 120 మంది లోక్‌సభ ఎంపీలు, 60 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ప్రతిపాదిత అభిశంసన తీర్మానంలో సీఈసీపై తృణమూల్ కాంగ్రెస్ పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగించుకోకుండా చేశారనేది ఆయనపై మెదటి ఆరోపణ. మార్చి 10వ తేదీన సమావేశమయ్యేందుకు ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన టీఎంసీ నేతల పట్ల సీఈసీ అనుచితంగా ప్రవర్తించారనేది రెండో ఆరోపణ. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేశారనేది మూడో ఆరోపణ. అభిశంసన తీర్మానాన్ని ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టాలని, ఈనెల 12న కానీ, 13న కానీ నోటీసు విపక్ష కూటమి తీర్మానాన్ని ఆమోదించినట్లయితే అభిశంసన ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కొంటున్న తొలి సీఈసీ కూడా జ్ఞానేశ్ కుమార్ అవుతారు.

## హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి.

**LOSS OF DOCUMENT**

I, Powar Srikanth, S/o Powar Gajanand, aged about 30 years, residing at H.No. 2-23, Chichidhari, Adilabad Rural, Adilabad District, hereby inform the general public that my original Mortgage Registration Document vide Document No. 8980/2024 has been lost/ misplaced.The document was lost while travelling from the Collector chowk to RTC Bus Stand, Adilabad. A complaint regarding the loss has been lodged at Adilabad-II Town Police Station through MeeSeva.

# "ఓబేసిటీ ముక్త్ భారత్" అవగాహన సదస్సు





**మంచిర్యాలరూరల్ మార్చి11(ప్రజాజ్యోతి) :** 'మిషన్ హెల్తీ భారత్' వ్యవస్థాపకురాలు తాప్సీ ఉపాధ్యాయ చేపట్టిన 'సంపూర్ణ భారత్ యాత్ర' తెలంగాణలోని మంచిర్యాలకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మిమ్స్ విద్యాసంస్థల్లో ఊబకాయం రహిత భారతదేశం కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో సుమారు 16,000 కిలోమీటర్ల మేర సాగుతున్న ఈజాతీయ యాత్ర ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ముఖ్య మైలురాయిగా నిలిచింది. ఈసందర్భంగా తాప్సీ ఉపాధ్యాయ మిమ్స్ విద్యార్థులు, అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, మితాహారం, నిత్య వ్యాయామం మరియు సామాజిక ఆరోగ్య పద్ధతుల ప్రాముఖ్యతను ఆమె వివరించారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి "హమారా మిషన్ స్వస్థ్ భారత్" అని ప్రతిజ్ఞ చేస్తూ ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. మహారాష్ట్ర నుండి తెలంగాణలోకి ప్రవేశించిన తాప్సీ ఉపాధ్యాయకు ఏబీవీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. 'ఒబేసిటీ ముక్త్ భారత్' ఉద్యమానికి రాజకీయ మరియు సామాజిక వర్గాల నుండి లభిస్తున్న మద్దతుకు ఇది నిదర్శనంగా నిలిచింది. తెలంగాణలో ఆమె తదుపరి పర్యటన కరీంనగర్, వరంగల్ మరియు భాగ్యనగర్ (హైదరాబాద్) నగరాల్లో కొనసాగనుంది. అనంతరం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ మరియు ఢిల్లీ రాష్ట్రాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. 'స్వస్థ భారత్ -- సంపూర్ణ భారత్' అనే నినాదంతో సాగుతున్న మిషన్ హెల్తీ భారత్ ఉద్యమం జీవనశైలి వ్యాధులపై పోరాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు మరియు సామాన్య ప్రజలను ఆరోగ్యకరమైన అలవాట్ల వైపు ప్రేరేపిస్తోంది. ఈ కార్యక్రమంలో మిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రెడ్డి, ఏబీవీపీ మంచిర్యాల జిల్లా కన్వీనర్ లావుడ్యా అనిల్ కుమార్, పట్టణ కార్యదర్శి సంజయ్, కార్యకర్తలు శివ, రాహుల్, శ్రీచరణ్ పాల్గొన్నారు.

## అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం అందించాలి: కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11ప్రజా జ్యోతి :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (డివిఎంసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, ఎస్సీ సంక్షేమ, శిశు సంక్షేమ శాఖల అధికారులు, డివిఎంసీ సభ్యులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధిత కుటుంబాలకు తక్షణమే న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వారికి ప్రభుత్వ నియమాల ప్రకారం పరిహారం అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 31 అట్రాసిటీ కేసులు నమోదు కాగా, 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఆసిఫాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో మూడు కేసులు, కాగజ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలో మూడు కేసులు నమోదయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. నమోదైన కేసులను వేగంగా విచారణ చేసి నిందితులకు చట్టపరమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి నెల 30వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సాధు సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే - అనిల్ జాదవ్

**- మనం ధర్మాన్ని కాపాడితే - ధర్మమే మనల్ని కాపాడుతుంది**





**నేరడిగొండ 11 మార్చి (ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామంలో జరుగుతున్న వేదాంత విజ్ఞాన మహా సభలు, సాధు సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివానంద భారతి స్వాములవారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం చేస్తామని కోరుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని మొట్టమొదటగా కలిసి తెలియజేయగానే ధైర్యంగా ఉండండి అని ధైర్యం చెప్పి ఈయొక్క సమ్మేళనానికి అండగా నిలిచారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఘనంగా సన్మానించి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. శివానంద భారతి స్వామితో కలిసి సాకారం అందించాలని కోరారు. కానీ నా సాకారం కాదు దేవుడి ఆశీర్వాదంతోనే మీతో ఒకడిగా మీలో ఒకడిగా ఉంటానన్నారు. ఋషులు ఎన్నో తపస్సులు చేసి ధర్మాన్ని కాపాడుతున్నారని వారి మార్గదర్శనమే మనకు నిదర్శనమని అన్నారు. మనం ధర్మాన్ని కాపాడితే ధర్మమే జతీఅంజూఎ కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**





**మంచిర్యాల ప్రతినిధి మార్చి 11, ప్రజా జ్యోతి :** మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలోఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని, అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**- ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన - బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**





**ఖానాపూర్ మార్చి 11(ప్రజా జ్యోతి) :** బాధితులు ఎలాంటి సమస్యలున్న ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో నిర్వర్తించుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెం టనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేం దుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర :** ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ జిల్లా కేంద్రానికి రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష :** ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# భయానికి బై చెప్పండి

**- ఒత్తిడిని అధిగమిద్దాం-గెలుపును అందుకుదాం**
**- ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షలు పాస్**
**- ఆత్మ నూన్యత వద్దు- ఆత్మవిశ్వాసమే ముద్దు**
**- పోటీ పరీక్షల నిపుణులు. రమణ గౌడ్ గౌడిసెల, అల్లం సాయి కృష్ణ**





**బోథ్, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్, కెరీర్ గైడెన్స్ నిపుణులు అల్లం సాయి కృష్ణ, రమణ గౌడ్ గౌడిసెల లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 వ తరగతి పరీక్షలు సమీపించిన నేపథ్యంలో విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని ప్రశాంతంగా ఉంటూ పరీక్షలకు హాజరు కావాలని తెలిపారు. పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి మార్కులు వస్తాయని తెలిపారు. ప్రతి సబ్జెక్ట్ ను బట్టి పట్టకుండా క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ చదవాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకుంటూ అత్యధిక మార్కులు సాధించి వారిని గర్వ పడేలా చేయాలని కోరారు. చదువుతున్న సమయంలో పాటించాల్సిన సూత్రాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలు అయ్యే వరకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. పదో తరగతి తర్వాత ఇంటర్మీడి యట్లో తీసుకోవాల్సిన కోర్సులు వాటికి భవిష్యత్ లో ప్రైవేట్ , ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బద్దం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే

**- నిర్మల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిసిసి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ మార్చి 11 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల్లోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పై ఉందని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ లో జరిగింది ఈ సందర్భంగాజిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు ఇటువంటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన నూతన మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించామని అన్నారు ఇటీవలే జరిగిన డిసిసి 10 రోజుల శిక్షణ కార్యక్రమంలో, కార్యక్తల ఎదుగుదల పార్టీ నాయకుల బాధ్యత అని కాంగ్రెస్ అగ్ర నాయకులు తెలిపారని , ప్రతి ఒక్కరిని కష్టపడుతున్న కాంగ్రెస్ నాయకులను కాపాడాల్సిన బాధ్యత అధ్యక్షులదే అని దిశ నిర్దేశం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లోకి చేరడం లేదని అన్నారు మన పార్టీ మన కుటుంబం, కార్యకర్తలే పార్టీకి బలం, కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి పార్టీలో తగిన స్థానం ఉంటుంది, ఎవరు నిరాశ చెందవద్దని పార్టీ కోసం శ్రమించే వారిని కాపాడుకోవడం మా బాధ్యత అని అన్నారు రానున్న ఎన్నికల్లో ప్రజల్లో ఉందాం, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం అని జిల్లా అధ్యక్షులు బొజ్జపటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీహరి రావ్ ఇంద్రకరణ్ రెడ్డి అనుబంధ సంఘ నాయకులు, నూతన కాన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 14వ డివిజన్ అభివృద్దే నాలక్ష్యం

**ప్రజాజ్యోతి ముఖాముఖీలో కార్పొరేటర్ తూముల నరేష్**



**మంచిర్యాలరూరల్ మార్చి 11 (ప్రజాజ్యోతి) :**

**ప్రతినిధి :** కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించడం పై మీ స్పందన తెలపండి?

**కార్పొరేటర్ :** ప్రజలు నాపై నమ్మకం ఉంచి అత్యధిక ఓట్లు వేసి డివిజన్ అభివృద్ధి బాధ్యత నా ఉంచారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటాను.

**ప్రతినిధి :** మీ 14 వ డివిజన్లో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ చేయించారు?

**కార్పొరేటర్ :** 35 ఇండ్లు శాంక్షన్ అయ్యాయి. రెండో విడతలో మరో 30 ఇళ్లు శాంక్షన్ అయ్యేలా చర్యలు తీసుకుంటాను.

**ప్రతినిధి :** మీ డివిజన్లో ప్రజలు అత్యధికంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?

**కార్పొరేటర్ :** డివిజన్లో ముఖ్యంగా డ్రైనేజీ, రోడ్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను. డివిజన్లోని ప్రతి సమస్యపై దృష్టి సారిస్తున్నాను.

**ప్రతినిధి :** మేయర్ పదవి ఆశావహుల్లో మీరు ఒకరు మీస్పందన ఏంటి?

**కార్పొరేటర్ :** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయంతో పాటుగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నిర్ణయాలకు కట్టుబడి ఉంటాను. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తాను.

**ప్రతినిధి :** మీడివిజన్లో వాటర్ సప్లైలో కొంత మేరకు ఇబ్బందులు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు?

**కార్పొరేటర్ :** నా డివిజన్లోని ప్రతి వీధిలో మంచినీరు అందేలా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇస్తున్నాను.

**ప్రతినిధి:** మీడివిజన్లోని నిరోద్యోగ యువతకు మీరు ఇచ్చే హామీ ఏంటి?

**కార్పొరేటర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అందే సబ్సిడీ లోన్లను నిరుద్యోగ యువతతో పాటుగా మహిళలకు ఉపాధి కల్పించేలా ఒక మాస్టర్ ప్లాన్ అమలు చేసే దిశగా కృషి చేస్తున్నాను.

## పదవతరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**జన్నారం, మార్చ్11(ప్రజాజ్యోతి) :** ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల నిమిత్తం మండలంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లిటిల్ హార్ట్స్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చీఫ్ సూపరిండెంట్‌గా చిన్నయ్య, డిపార్ట్మెంటల్ అధికారిగా ఓం ప్రకాష్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చీఫ్ సూపర్డెంట్ గా రామన్న డిపార్ట్మెంటల్ అధికారిగా తులసీ పతి, లిటిల్ హార్ట్స్ ఉన్నత పాఠశాలకు చీఫ్ సూపర్డెంట్ గా నరసయ్య డిపార్టుమెంటల్ అధికారిగా నరేందర్ లను, 30 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, మంచి నీటి వసతి, మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఆదివాసీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అజ్మీరా శ్యామ్ నాయక్**



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 11 ప్రజాజ్యోతి :** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రకటించిన 'చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్'లోని ప్రతి అంశాన్ని అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను నేతల దృష్టికి తీసుకెళ్లారు. అటవీ భూముల సమస్యల పరిష్కారం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆదివాసీ బిడ్డలకు విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల సమస్యలపై సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన పలువురు ఆదివాసీ సంఘాల నేతలు, ముఖ్య కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

### - రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

మహబూబ్‌నగర్, మార్చి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాంలోని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల ప్రకారం ఈవీఎం, వివిప్యాట్ యంత్రాల గోదాంను నిరంతరం తనిఖీ చేస్తూ సమగ్ర నివేదికలను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల రక్షణ భద్రతకు సంబంధించి తీసుకుంటున్న చర్యలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సీసీ కెమెరాల ఫుటేజ్ గదులు, భద్రతా ఏర్పాట్ల పనితీరును కూడా కలెక్టర్ పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ, రాష్ట్ర ఈవీఎం నోడల్ అధికారి బి. హరి సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి హరిప్రియ, ఆర్డీవో నవీన్, ఎన్నికల డీటీ జాఫర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ - పరిశుభ్రతపై కార్పొరేటర్ దృష్టి

### వార్డులో నాలా క్లీనింగ్ పనులు పరిశీలన

మహబూబ్‌నగర్, మార్చి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజా పాలన – ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 40వ డివిజన్ కార్పొరేటర్ సి.బి. శ్రీ పూజిత తన పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల పరిశుభ్రతను పరిశీలించి చిన్నారులకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు కళారంజని, పద్మ, లలిత కేంద్రం నిర్వహణ, పిల్లలకు అందిస్తున్న సేవలపై వివరించారు. అలాగే ఆయాలు ప్రమీల, సువర్ణ, కమలాభాయి పాల్గొన్నారు. చిన్నారుల సంక్షేమం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం వార్డులోని మున్సిపల్



శానిటేషన్ పరిస్థితులను కూడా పరిశీలించారు. ముఖ్యంగా నాలా క్లీనింగ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి పరిశుభ్రతను మెరుగుపర చాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వార్డు అభివృద్ధి, పరిశుభ్రత మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ పూజిత తెలిపారు.

## ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): లైసెన్స్ సర్వేయర్లు నిబంధనల ప్రకారం ప్రజలకు ఉత్తమమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.బుధ వారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లాలో లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 69 మందికి లైసెన్స్ పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఇప్పటికే సర్వేకు సంబంధించిన సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ప్రైవేటు భూములతో పాటు నక్ష లేని గ్రామాలకు సర్వే చేయవచ్చ



న్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రైవేట్ సర్వేయర్లకు పారితోషికం చెల్లించబడుతుందని తెలిపారు.ఆయా భూముల బౌండరీల సర్వేకు,ఇతర పనులకై దరఖాస్తు చేసుకున్న పౌరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనలను అనుసరించి సర్వే చేయాలని ఆదేశించారు.భవిష్యత్తులో ఎల్ఆర్ఎస్,బిఆర్ఎస్ క్రమబద్ధీకరణకు కూడా లైసెన్స్ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.లైసెన్సు పొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన వారందరికీ కలెక్టర్ లైసెన్స్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,జిల్లా సర్వే,భూ రికార్డుల అధికారి నూకరాజు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ గోవిందు,వివిధ మండలాల సర్వేయర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఇతోల్ పాఠశాలలో భోజనశాలను ప్రారంభించిన డాక్టర్.రాధికా లక్ష్మారెడ్డి

నాగర్ కర్నూల్ : 11 మార్చ్ (మార్చ్) తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవసరనిమిత్తం నాగర్ కర్నూల్ రాఘవేంద్ర హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్. రాధిక లక్ష్మా రెడ్డి తన తండ్రి సత్తవరం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన భోజన



శాలను,సమావేశ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య,ఉపసర్పంచ్ లక్ష్మీ,పూజారి హరికృష్ణ,గ్రామ పెద్దలు నర్సింహ్మారెడ్డి,లక్ష్మయ్య,రాంరెడ్డి,అఖిల్, తిరుపతిరెడ్డి,రాంకిషన్,శివాజీ పాల్గొన్నారు.

## అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయాలని రాయచూర్ బంద్

### -తెలంగాణ సరిహద్దు వద్ద వాహనాల నిలిపివేత

### -రాకపోకల బందుతో తీవ ఇబ్బందులకు గురైన ప్రయాణికులు,వాహనదారులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 11 (ప్రజా జ్యోతి):
కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లాలో అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాలు బంద్ కు పిలుపునివ్వగా సరిహద్దు ప్రాంతమైన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం క్రిష్ణా మండలం టైరోడ్ వద్ద మక్తల్ సిఐ రాంలాల్ రాథోడ్ ఎస్సైలు నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి,రేవతితో పాటు కర్ణాటక రాష్ట్రం శక్తి నగర్ ఎస్సై నారాయణతో కలిసి తెలంగాణ, కర్ణాటక పోలీస్ సిబ్బంది వాహనాలను నిలిపివేయడం జరిగిందని వాహన దారులు పోలీసు వారికి సహకరించాలని సిఐ రాంలాల్ రాథోడ్ కోరారు. ఇదిలా ఉంటే ఇలాంటి ప్రకటన లేకుండా వాహనాల రాకపోకలు నిలిపివేయడం వల్ల వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో పాటు





రాయచూరు జిల్లా బందు కొనసాగుతున్నడంతో కర్ణాటక తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన క్రిష్ణా మండలం టైరోడ్ వద్ద కర్ణాటక తెలంగాణ పోలీసులు తెలంగాణ నుండి కర్ణాటక కు వాహనాల రాకపోకలు నిలిపివేశారు. బుధవారం కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లాలో ఎస్సీ ఎస్టి రిజర్వేషన్లు అమలు నిధులు కేటాయించడం లేదని కర్ణాటక దళిత కుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు పిలుపునివ్వడంతో కర్ణాటక తెలంగాణ సమన్వయంతో 167 జాతీయ రహదారిపై బారికెట్లు అడ్డంగా పెట్టి తెలంగాణ నుండి రాయచూర్ జిల్లా కర్ణాటక వెళ్లే తెలంగాణ,కర్ణాటక ఆర్టీసీ బస్సులు,గూడ్స్ ఇతరత వాహనాలను కర్ణాటక వెళ్ళకుండా నిలిపివేశారు. దీంతో తెలంగాణ నుండి కర్ణాటక ఇతరత్రా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, గూడ్స్, ట్రావెలర్స్, ఇతరత్రా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కోసం బంద్ కారణంగా రాయచూరు జిల్లాకు వైద్యం కోసం వెళ్లేవారు, వ్యాపారం గూడ్స్ వాహనాలలో తీసుకువెళ్లే వస్తువులు
పాడవుతున్నాయని ఎలాంటి ప్రకటన లేకుండా వాహనాలను నిలిపివేయడం సరైనది కాదని ప్రయాణికులు వ్యాపారస్తులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. రాయచూర్ బందు కారణంగా తెలంగాణ సరిహద్దు వద్ద వాహనాలను నిలిపివేయడంతో కొన్ని కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

## కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, మార్చి 11 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నూతన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను బుధవారం డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు తమవంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు.
అదేవిధంగా నూతన రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్‌బీ హరిప్రియను కూడా కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, కార్పొరేటర్ ఉమేర్ కొత్వాల్, నాయకులు రాజేందర్ రెడ్డి, మహ్మద్ అవేజ్ అహ్మద్,



బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పీజీ కళాశాల నూతన వసతి గృహాల కోసం భారీగా నిధులు మంజూరు

### - 200 మంది బాలికలకు, 150 మంది బాలురకు హాస్టల్ నిర్మాణం

### - ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు చాలా కాలంగా హాస్టల్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యకు పరిష్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి చొరవతో కళాశాలలో బాలుర, బాలికల హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించబడినట్లు ఆయన తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో వనపర్తి ప్రభుత్వ పీజీ కళాశాల భవనం నిర్మించబడింది. అయితే అప్పటి నుంచి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో అనేక మంది దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పచ్చదనం – పరిశుభ్రత కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక



బృందం ఈ సమస్యను డా. జి. చిన్నారెడ్డి దృష్టికి తీసుకువచ్చారన్నారు. సమస్యపై స్పందించి వెంటనే వైస్ చాన్సలర్‌తో మాట్లాడి యూనివర్సిటీ గ్రాంట్స్ ద్వారా హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కళాశాలలో పీజీ బాలికల హాస్టల్ (200 మంది విద్యార్థినుల కోసం) – రూ. 911.16 లక్షలు,
పీజీ బాలుర హాస్టల్ (150 మంది విద్యార్థుల కోసం) – రూ. 672.48 లక్షలు మంజూరు చేయబడినట్లు వెల్లడించారు. హాస్టల్ నిర్మాణం పూర్తయిన తర్వాత విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కు ఈ సందర్భంగా డా. జి. చిన్నారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

### -ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : 11 మార్చ్ (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ పట్టణంలో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు పూర్తి





స్థాయిలో వివరించాలని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం ప్రభుత్వం మూడోసారి ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంద న్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక పేరిట చేపడుతున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళికకు ప్రత్యేక లోగోను రూపొందించారని,ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామ న్నారు.పట్టణంలోని 8వ,వార్డులో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు శుభ్రత ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో కూరగాయల సాగు అద్భుతం శాసన పల్లి గ్రామం

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 11( ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా శాసన పల్లి గ్రామంలో కూరగాయల సాగు అద్భుతంగా జరుగుతుంది గ్రామంలో అందరు రైతులు నారాయణపేట పట్టణం సమీపంగా ఉన్నందున కూరగాయల సాగు అధికంగా శాసన్ పల్లి గ్రామంలో విస్తరించడం భాగంగా ప్రతి రైతు బోరు బావులున్న రైతులు టమాటా వంకాయ మిరపకాయ ఆకుకూరలు బీరా బెండ సాగుకు ప్రాధాన్యత నిచ్చి ప్రతిరోజు కూరగాయల మార్కెట్ కు కాజా కూరగాయలు అందిస్తున్న సందర్భంగా ఈరోజు మండల వ్యవసాయ అధికారి దివాకర్ గారు శాసనపల్లి గ్రామం సందర్శించడం జరిగింది ప్రతి పొలంలో కూరగా యలను చూసి వంకాయ తోటలో సస్యరక్షణ భాగంగా పురుగులు రాకుండా ముందు దృష్టి పెట్టి మందులు పిచికారి చేయాలి తోటను ఆరోగ్యంగా కాపాడాలి ఈ తోట సంవత్సరం వరకు పంట పండుతుంది చోటనే రక్షించుకుంటే మంచి లాభంగా ఆర్థికంగా బాగుంటుందని చెప్పి



మందులు రాయడం జరిగింది కూరగాయల సాగుకు శాసనపల్లి భూములు చాలా అనుకూలంగా ఉన్నవి వేసవికాలంలో మంచి దిగుబడినిచ్చే రకాలు మొక్కలు ఎన్నుకొని నాటుకోవాలి అధిక దిగుబడి నిచ్చే పంటలు పండించి ఆర్థికంగా బాగుండాలని కోరుతున్నాం ప్రతి కుటుంబానికి రోజు ఆర్థికంగా లాభం రావాలంటే కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి మండల భారతీయ కిసాన్ సంగం అధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలపడం జరిగింది ఈరోజు కోటకొండ లింగప్ప కూరగాయల పొలము సందర్శించడం జరిగింది జాజాపురం రైతు సంఘం నాయకుడు లక్ష్మీకాంత్ ఇట్టి విషయాన్ని తెలపడం జరిగినది

## ఎస్పీ కార్యాలయంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులతో ఎస్పీ పోలీస్ దర్బార్

గద్వాల మార్చి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో బుధవారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,పోలీస్ దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలు,వీక్లీ ఆఫ్,పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై ఎస్పీకి వివరించారు.సమస్యలను స్వయంగా విన్న ఎస్పీ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ,బందోబస్తు విధులు,ప్రత్యేక ఆపరేషన్లు,పండుగలు,ఎన్నికల సమయంలో వారి సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో,నిబద్ధతతో విధులు నిర్వర్తించి శాఖ ప్రతిష్టను పెంచాలని సూచించారు.సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులను అధికారులకు తెలియజేయాలని ఎస్పీ అన్నారు.శారీరక దారుఢ్యం కోసం రోజువారీ వ్యాయామం చేయాలని,ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే.శంకర్,ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ టి.నరేందర్ రావు, ఆర్ఐలు నరేష్,వెంకట్,హరీఫ్,ఆర్ఎస్ఐలు చంద్రకాంత్,బాలచంద్రుడు తదితర ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం

### - సర్పంచులు, కౌన్సిలర్లకు నేడు శిక్షణ: అదనపు కలెక్టర్

వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (ప్రజాజ్యోతి): జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు మార్చి 12న నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలిం



చారు. జిల్లాలోని మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు. వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేదిక, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ఎల్‌ఈడీ స్క్రీన్, ఫోటో ఎగ్జిబిషన్ వంటి ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, జడ్పీ సీఈఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పదవులు

### - పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ లేదా నామినేటెడ్ పదవులు తప్పనిసరిగా దక్కుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. మండల కమిటీల ఏర్పాటులో భాగంగా బుధవారం రేవల్లి, ఏదుల గోపాల్పేట్ మండలాల్లో నిర్వహించిన కమిటీ ఎన్నికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గానికి అదనంగా రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఐదు సింగిల్ విండో సంఘాలను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని, బూత్ అధ్యక్షులను



కూడా నూతనంగా నియమిస్తున్నట్లు చెప్పారు. పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కేలా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు లేదా స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, రేషన్ బియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాల భాగస్వామ్యంతో బస్సుల కొనుగోలు, వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఏదుల గ్రామంలో రిజర్వాయర్ నిర్మించినప్పటికీ సాగు భూములకు నీరు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. నూతనంగా ఏర్పాటైన ఏదుల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష పదవి కోసం ఆశావాహుల పేర్లను సేకరించి, త్వరలోనే మండల కమిటీని ప్రకటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శివసేనరెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నందిమల్ల యాదయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చి11: జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్,ఐజ మున్సిపాలిటీ కౌన్సిలర్లూ,శిక్షావల్లి ఆచారి,ఫర్హీన్ తబస్సుమ్ మహబూబ్ పాషా, సంతోషమ్మ మైనర్ బాబు,జెమిని మద్దిలేటి, యుగంధర్,రాధా చిన్నికృష్ణ,సులోచనమ్మ, సర్పంచులు,రాజ్ కుమార్ మధు నాయుడు జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఇసాక్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు నల్లారెడ్డి,మాజీ జడ్పిటిసి మద్దిలేటి మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకపురం రాముడు,జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి మండల అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ కలవడం జరిగింది.

## వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థాన పంచాంగ ఆవిష్కరణ



**హనుమకొండ మార్చి 11 (ప్రజాజ్యోతి) :** స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరానికి సంబంధించిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానం పంచాంగాన్ని బుధవారం దేవస్థాన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరిరామేశ్వరరావు, ఎక్స్-అఫీషియో ధర్మకర్త పార్శంది నర్సింహమూర్తి కలిసి పంచాంగాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ముఖ్య అర్చకులు చెప్పల వెంకట నాగరాజ శర్మ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ జ్యోతిష పండితులలో వరంగల్ బ్రదర్స్ గా ప్రసిద్ధి చెందిన బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ సిద్ధాంతి, శాయికృష్ణ సిద్ధాంతి సోదరులు గుణించిన తిథి, వారం, నక్షత్ర, యోగ, కరణములతో కూడిన ఈ పంచాంగం శాస్త్రీయ ప్రమాణాలతో రూపొందించ బడినదని ఆలయ ప్రధానార్చకులు తెలిపారు.ఈ పంచాంగానికి 13-07-2025 శుక్రవారం హైదరాబాదులోని శ్రీ పుష్పగిరి పీఠంలో నిర్వహించిన తెలంగాణ విద్వత్ సభలో జ్యోతిష పండితుల ఆమోదం లభించడం వరంగల్ నగరానికి గర్వకారణమని అన్నారు.పంచాంగంలో సూచించిన శుభముహూర్తాలు, గ్రహ గోచారాలు, దేశ--రాష్ట్ర ఫలితాలు, వర్ష సూచనలు, పండుగల తిథి నిర్ణయాలు ధర్మశాస్త్రబద్ధంగా రూపొందించబడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధాంతి సోదరులను ఆలయ ధర్మకర్తలు సత్కరించారు.అలాగే పంచాంగ శ్రవణం కార్యక్రమం ఉగాది రోజున 19-03-2026 గురువారం సాయంత్రం 7 గంటలకు భద్రకాళి దేవాలయంలో బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ సిద్ధాంతి చేత నిర్వహించబడుతుందని, భక్తులు అందరూ విచ్చేయాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం



**ఆత్మకూరు, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలోని స్పోర్ట్స్ పాంశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం ఆసక్తిగల విద్యార్థుల తల్లిదండ్రులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయకుమార్ తెలిపారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 12 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు స్వీకరించబడతాయని, ఆసక్తి గల అభ్యర్థులు https://tgss.telangana.gov.in అనే లింక్‌ని ఓపెన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రవేశాలకు 01-09-2017 నుంచి 31-08-2018 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ఈ తేదీలకు ముందు లేదా తర్వాత జన్మించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులవుతారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు మార్చి 13 నుంచి 17 వరకు మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించబడతాయి. అనంతరం మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించి స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలు కల్పిస్తారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి, సంబంధిత ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు తగిన సూచనలు చేసి ఆన్లైన్ దరఖాస్తులు చేయించేందుకు సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్దాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ఆత్మకూరు/పెద్దాపూర్, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** పెద్దాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి ఉపయోగపడేలా మంచి పౌరులుగా ఎదగాలని ప్రిన్సిపాల్ మడే బిక్షపతి అన్నారు. బుధవారం పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మడే బిక్షపతి మాట్లాడుతూ.. "అన్ని వృత్తులు వారిని తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది అని అన్నారు, దేశ భవిష్యత్తు తరగతి గది 4 గోడల మధ్య రూపుదిద్దుతుంది ఉంటుందని అలాంటి దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా ఎంతో కీలకమైందని అన్నారు, విద్యార్థుల నాయకత్వ లక్షణాలు, మంచి క్రమశిక్షణ అలవర్చుకోవడానికి అలాంటి స్వయం పరిపాలన దినోత్సవం తోడ్పడుతుందని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులుగా ఎదగాలని అన్నారు. అనంతరం స్వయం పరిపాలన దినోత్సవం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు పెద్దాపూర్ మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడే బిక్షపతి మరియు జి. ఉషారాణి, పి .అనిత, సిహెచ్. సుధాకర్, వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**ఆత్మకూరు/పెద్దాపూర్, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని 9వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసి, తమ సీనియర్ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసు కున్నారు. ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం వల్లనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 9వ తరగతి విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అనంతరం విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరికీ ప్రత్యేకంగా భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సభ ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**వార్డు కౌన్సిలర్లతో కలిసి వార్డుల్లో పర్యటించిన చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**






**నర్సంపేట మార్చి 11 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు 13వ వార్డుల్లో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామ-గోపి, భూక్య మాత్రు నాయక్ ల తో కలిసి పర్యటించిన నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ బుధవారం ఉదయం 12,13వ వార్డుల్లో అధికారులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు, నర్సంపేటను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ లక్ష్యంమన్నారు, ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు, ఉదయం వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి ప్రతి సమస్యను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులను సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు, అదే విధంగా స్థానిక కౌన్సిలర్లు ఇస్లావత్ రామ-గోపి, భూక్య మాత్రు నాయక్ తో వార్డులో పర్యటిస్తున్నప్పుడు తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరిస్తామన్నారు అదే విధంగా అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెడతామని వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు, అధికారులు సిబ్బంది వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించడం జరిగింది, వార్డుల్లో పర్యటిస్తున్న నేపథ్యంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను సన్మానించిన వార్డుల ప్రజలు.. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలరు పున్నం నరసింహారెడ్డి, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, హర్షవర్ధన్, యాకూబ్, రహీం పాషా, సీనియర్ నాయకుడు మిడిమాలపు దామోదర్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం సంతోష్, గుళ్ళ ప్రదీప్, ఆకుల నాగరాజు, భూస నర్సయ్య, జెల్ల రాజు, పొన్నం కృష్ణమూర్తి, గుగులోతు నాగరాజు, గుగులోతు యాకూబ్, పుల్యా ,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## కాలువలో పడేసిన చనిపోయిన కోళ్లు.. అధికారుల పరిశీలన..







**పర్వతగిరి, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని హాక్యా తండా వద్ద కాలువలో పడేసిన చనిపోయిన కోళ్ల ఘటనపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు మంగళవారం పరిశీలన నిర్వహించారు. ఘటన స్థలాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. బాలకృష్ణ, అదనపు అసిస్టెంట్ డైరెక్టర్ డా. నాగమణి, చింతనెక్కొండ పశువైద్యాధికారి డా.రాజేష్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కిషన్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి రజక్ కూడా అక్కడికి చేరుకుని పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. బాలకృష్ణ మాట్లాడుతూ కాలువలో ఉన్న చనిపోయిన కోళ్ల కళేబరాలను వెంటనే తొలగించాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలువ పరిసర ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే చనిపోయిన కోళ్లను సరైన విధంగా నిర్వాహణ చేయాలని, ఇందుకోసం పెద్ద గొయ్యి తవ్వి అందులో కోళ్లను వేయించి బ్లీచింగ్ పౌడర్ మరియు సున్నం చల్లి వెంటనే పూడ్చివేయాలని సూచించారు. సమీపంలో ఉన్న యమున పౌల్ట్రీ ఫామ్‌ను కూడా అధికారులు పరిశీలించారు. అక్కడ ప్రస్తుతం కోళ్లు లేవని గుర్తించారు. అయినప్పటికీ ఫామ్ పరిసర ప్రాంతాన్ని, దాణా నిల్వలు, నీటి వనరులు, షెడ్లు తదితరాలను పూర్తిగా శానిటేషన్ చేయాలని ఫామ్ యజమానికి ఆదేశించారు. అలాగే మూడు నెలల పాటు కొత్త కోళ్ల బ్యాచ్‌ను తీసుకురావద్దని కూడా స్పష్టంగా ఆదేశించినట్లు తెలిపారు.

# 2027 జనాభా లెక్కలు దేశాభివృద్ధికి కీలకం

**జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలుకు కీలకం కావడంతో, అధికారులు పూర్తి అవగాహనతో, క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లాలో జనాభా గణన--2027 సమర్థంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి సందీప్ కుమార్ ఝా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రధాన జనాభా గణన అధికారి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశలో హౌస్ లిస్టింగ్ గృహాల గణన మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు, రెండో దశలో జనాభా గణన 2027 ఫిబ్రవరిలో జరుగుతుందని వివరించారు. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన ద్వారా లభించే గణాంకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్ లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. మొదటి దశలో నిర్వహించే ఇళ్ల జాబితా, గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, తాగునీటి సౌకర్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంట గది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు లాంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరిస్తారని వివరించారు. అనంతరం శిక్షణ నిర్వాహకులు, సీపీఓ చినకోట్యా నాయక్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. గణాంక అధికారులు రవి నాయక్, హిమ వర్ష ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాలలో మహిళలు రాణించాలి

**మున్సిపల్ కౌన్సిలర్లకు సన్మానం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షుడు బాణాల ప్రభాకర్ రావు అధ్యక్షతన మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతితో పాటు గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ములుగు మున్సిపల్ కౌన్సిలర్లు చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి పటేల్,నల్లెల్ల స్వాతి భరత్ పటేల్,బైకని సునీత ఓదెలు యాదవ్,బైకని అనూష సాగర్ యాదవ్, గండ్రకోట వాణీ కుమార్ యాదవ్,యాసం వసంత రవి యాదవ్.అంగోత్ పద్మ, కోయిల లక్ష్మి,గుంటోజు పావని,గుగ్గిళ్ళ దివ్య,రేసోజు పద్మ వేణుగోపాలచారి,గోనెల భరత్ ముదిరాజ్,కుత్బుద్దీన్, కె.నవీన్,సిలువేరు సాంబయ్యలను సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని,గెలిచిన సభ్యులంతా ఒకే కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి ఉంటామని అన్నారు.కుల మత భేదాలు లేకుండా పాలన సాగిస్తూ ఆదర్శ వంతమైన పాలన అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సికేఎం కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సాంబయ్య,సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన సలహాదారుడు కొమ్మినేని భూపాల్ రావు పటేల్,రాష్ట్ర అధ్యక్షుడు ఏషబోయిన సాంబయ్య యాదవ్,వైద్య కళాశాల ప్రొఫెసర్ సకినాల జీవన్ చంద్ర,వడ్డెర న్యాయ రాష్ట్ర అధ్యక్షుడు వీరబాబు, విశ్వబ్రాహ్మణ న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శృంగారపు భాస్కరాచారి,శ్రీధరాచారి, లంబాడి న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దేవా నాయక్, మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా ఉమా రాజేందర్ లు మాట్లాడారు.కార్యక్రమంలో దామెరుప్పుల మధు స్వామి, నలువాళ నర్సయ్య,ఎల్ హెచ్ పిఎస్ నాయకులు బాలాజీ,బబ్లు,శ్యామల్ నాయక్,ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు మోరె రాజన్న, పద్మశాలి న్యాయ వేదిక జిల్లా నాయకులు రామ్మూర్తి,కంద కట్ల సారయ్య,సగర న్యాయ వేదిక జిల్లా అధ్యక్షుడు నలు వాల నర్సయ్య,నాయక పోడ్ జిల్లా అధ్యక్షుడు బీస్కుల సమ్మయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు యాకన్న మాదిగ,మామిడి నటరాజ్ మాదిగ,విశ్వబ్రాహ్మణ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎలుకతుర్తి రాజన్న,ఎంబిసి జిల్లా అధ్యక్షుడు బాణాల రాజ్ కుమార్,యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు యాదవ్,బైకని విష్ణు యాదవ్,మున్నూరు కాపు నాయకులు జంగిలి రఘు,మహిళా నాయకులు ఐత స్వరూప,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

**బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల అనుమతి పత్ర ప్రతిని అందజేసిన ఎమ్మెల్యే**



**హసన్‌పర్తి, మార్చి-11 (ప్రజాజ్యోతి) :** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారుతోందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు తెలిపారు. హనుమకొండలోని శాసనసభ్యుడి క్యాంపు కార్యాలయంలో బుధవారం హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన మంచాల కమల అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల విలువైన అనుమతి పత్ర ప్రతిని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ అనుమతి పత్రం ద్వారా హైదరాబాద్‌లోని నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన చికిత్స పొందేందుకు ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ్యుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల వైద్య అవసరాల విషయంలో ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలుకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో తాను అందించే అనుమతి పత్రాల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు.ఈ సందర్భంగా బాధితురాలు మంచాల కమల కుటుంబ సభ్యులు ఆపద్కాలంలో అండగా నిలిచిన శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, అర్వపల్లి సర్పంచ్ అంబాల ప్రభాకర్, యువ నాయకుడు జట్టి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా...

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**





**రాయపర్తి, మార్చి 11 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన గారే లక్ష్మి నర్సమ్మ, ఐత లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనారోగ్యంతో బాధ పడుతున్న మంద మల్లయ్యని మాజీ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఒక్కో కుటుంబనికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయ కులు లేతకుల రంగా రెడ్డి, బందెల బాలరాజు, గజావెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఉబ్బని సింహాద్రి, పీరని వెంకన్న, ఐత జంపి, గారే విష్ణు, స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లకు సన్మానం

**బ్యాండ్ వాయిద్య కళాకారుల బృందం**



నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండం శ్రీలక్ష్మి రామానంద్,నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాలను తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియాచేసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ బ్యాండ్ కళాకారులకు ఎలాంటి సమస్య ఉన్న ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మీకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తాం అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం.రాష్ట్ర అధ్యక్షులు యం డి. చాంద్ పాషా రాష్ట్ర కమిటీ సభ్యులు మడిపెద్ది వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్షులు మద్దికుంట్ల యాదగిరి. జిల్లా కమిటీ సభ్యులు మడిపెద్ది రాములు మిట్ట గడపల రవీందర్ (పెద్ద), మండలం అధ్యక్షుడు కుక్క మూడి యోశోబు, ఉపాధ్యక్షుడు ఎండి రఫీ చిన్న,కార్యదర్శి కొయ్యల జహూర్, నాగవెల్లి రమేష్ జన్ను బాబు కొయ్యాల కట్టయ్య పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహ నిర్మాణానికి అడ్డంకులు..

### అధికారుల జోక్యం కోరుతున్న నిరుపేద కుటుంబం

మోత్కూర్ మార్చి 11 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని బుజిలాపురం ఇందిరమ్మ గృహ నిర్మాణం ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్న నిరుపేద కుటుంబానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. గ్రామానికి చెందిన గౌడ కార్మిక కుటుంబానికి చెందిన వేముల కౌసల్య (భర్త సోమయ్య) తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నెంబర్ 541లోని 4 గుంటల భూమిని కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ పెద్దల సమక్షంలో




కొనుగోలు చేసి అక్కడ చిన్న రేకుల ఇంటిని నిర్మించుకుని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ఇందిరమ్మ గృహ పథకం కింద తమకు ఇల్లు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ క్రమంలో కొత్త ఇంటి నిర్మాణం కోసం పలువురు కూలీలను పెట్టుకుని స్థలంలో ముగ్గు పోసి పనులు ప్రారంభించగా బుజిలాపురం గ్రామానికి చెందిన అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. తమకు చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూమిలో ఇల్లు నిర్మించుకునే హక్కు ఉందని, ఎవరు అడ్డుకోవద్దని కౌసల్య పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కౌసల్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు. గ్రామస్తులు కూడా అధికారుల జోక్యంతో సమస్య త్వరగా పరిష్కారం కావాలని కోరుతున్నారు.

## నేరరహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరం

మునగాల, మార్చి 11 (ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేరరహిత సమాజ నిర్మాణం, సైబర్ మోసాల నివారణ, మహిళల భద్రతపై అవగాహన సదస్సు బుధవారం మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్




పాల్గొని గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ మనీ మార్పిడుల్లో జాగ్రత్తలు పాటించాలని, అధిక లాభాల ఆశతో సైబర్ మోసగాళ్లకు చిక్కుకోవద్దని యువతకు సూచించారు. సమాజంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీసు శాఖ అధిక ప్రాధాన్యం ఇస్తోందని, మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాల గ్రామ సర్పంచులు,గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల తాసిల్దార్ కార్యాలయ పనులను త్వరగా పూర్తి చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఆలేరు, మార్చి 11 ప్రజా జ్యోతి: నూతనంగా చేపట్టిన మండల తాసిల్దార్ కార్యాలయ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం





యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి. పనుల పురోగతి పై అధికారులతో మాట్లాడి, నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టి, మండలంలోని ప్రజలకు రెవెన్యూ సంబంధిత సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని, భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజేంద్ర ప్రసాద్, యం.పి.డి.ఓ ఇందిర, ఏఈ కరుణాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే ఆరోగ్యం

కోదాడ టౌన్, మార్చి11 (ప్రజా జ్యోతి): కె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక



లో భాగంగా ఈరోజు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణమును, కళావేదికను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ నెల వరకు ప్రభుత్వం కార్యాచరణను ఇచ్చిందని అందులో భాగంగా ఈరోజు ప్రాంగణాన్ని శుభ్రం చేశామని, పరిశుభ్రత ఆరోగ్యాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలకు కార్యాచరణ ప్రణాళికను ఇచ్చిందని తదనుగుణంగా ముందుకెళ్తామని అన్నారు. తెలుగు లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈ 99 రోజుల ప్రణాళికలో భాగంగా కళాశాలలోని వివిధ తరగతి గదులను, ప్రయోగశాలలను, గ్రంథాలయాన్ని, ఆఫీస్ కార్యాలయాన్ని, స్టాఫ్ రూమ్, ఎన్.ఎస్.ఎస్. గదిని, వివిధ



రికార్డ్స్ ను శుభ్రపరచుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే కళాశాల విద్యార్థుల సంఖ్యను పెంచడానికి గ్రామాలను సందర్శించి, ఉన్నత పాఠశాలలను సందర్శించి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, వి. బల భీమరావు,ఆర్. రమేష్, జి. వెంకన్న, కె. రామరాజు, జి .రవి కిరణ్ , కె .సతీష్, పి.తిరుమల, ఎస్.కె ముస్తఫా, జె.తిరుపతయ్య, కె.శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి.ఎస్.రావు మొదలగువారు పాల్గొన్నారు.

## మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### కౌన్సిలర్ సుమయ్య తబస్సుం

భువనగిరి,మార్చ్ 11(ప్రజాజ్యోతి): నేడు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" కార్యక్రమం లో భాగంగా మార్చి 6వ,తేదీ,నుండి మార్చి 15వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమంలో భాగంగా,31వ వార్డు,పహడినగర్ బంజారా హిల్స్ లో,పారిశుద్ధ్య పనులు నిర్వహించిన జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ సుమయ్య తబస్సుం శఫీఖ్ అహ్మద్ మాట్లాడుతూ,మన చుట్టూ ఉన్న,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే, ఎటువంటి రోగాలలు మన దరి చేరవని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ లింగం సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ మరియు మున్సిపల్ సిబ్బంది మరియు,వార్డు నాయకులు ఎండి మజార్ సంతోష్ నాయక్ ఎండి,ఎజాజ్ ఎండి అక్రమ్,బానోతు అనూష



నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎరుకల నాంచారమ్మ తల్లి ఆలయం 6 వ వార్షికోత్సవం

కోదాడ టౌన్, మార్చి11 (ప్రజా జ్యోతి): కోదాడ పరిధిలోని తమ్మరలో గల ఎరుకల నాంచారమ్మ తల్లి



ఆలయం 6 వ వార్షికోత్సవం బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారికి అభిషేకాలు జరిపి తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుంభం ఉపేందర్, వైస్



చైర్మన్ రోశయ్య ఎరుకల కుల సంఘం అధ్యక్షులు వెలుగు లింగయ్య ఉపాధ్యక్షుడు సుల్తాని కృష్ణమూర్తి, స్థానిక కౌన్సిలర్లు రాయపూడి కాటం రాజు, సుల్తానీ సుజాత, రాంబాబు, గ్రామ పెద్దలు సామినేని రమేష్, ప్రమీల,నరేష్, రాధాకృష్ణ, అనంత రామయ్య ఎలుకల కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్సై నవీన్

అనంతగిరి, మార్చి 11 ( ప్రజా జ్యోతి): అనంతగిరిపోలీసు శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో ఈరోజు అనంతగిరి మహిళా సమభావన సంఘం కార్యాలయం నందు మహిళా భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అనంతగిరి ఎస్సై మాట్లాడుతూ మహిళలు బాలల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీస్ శాఖ మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే పోలీసు వారు బాధితుల ఇండ్లకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలపై పరిమితికి మించి ఎక్కకూడదు అని డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణించకూడదు అని మహిళలకు వివరించారు. ఇల్లు చక్కదిద్దినట్లుగానే సమాజాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలపై ఉన్నదని పిల్లలు చెడు దారిన వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్ద నుండి డబ్బు సంపాదించవచ్చని సువర్ణ అవకాశం




ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే సమాచారాన్ని ఇవ్వకూడదు అని కోరారు. అపరిచితులకు మన గుర్తింపు వివరాలు బ్యాంకు వివరాలు ఇచ్చినట్లయితే సైబర్ మోసాలు చేస్తారని ఆర్థిక నష్టం కలిగిస్తారని సూచించారు. కావున మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## రంజాన్ పండుగ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక

అనంతగిరి ,మార్చి 11 (ప్రజా జ్యోతి): అనంతగిరి మండల కేంద్రంలోని ఫాతిమా మసీద్ లో రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం మత పెద్దలు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ నకిరికంటి వీరభద్రమ్మ యల్లయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే





ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా మసీద్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన విందును గ్రామస్తులు ఆరగించారు. అనంతరం గ్రామ పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గవిని రామకృష్ణ,గ్రామ పెద్దలు వేనేపల్లి వెంకటేశ్వరరావు,డేగ కొండయ్య,ఎరసాని కుమార్ మస్జిద్ కమిటీ సభ్యులు సయ్యద్ జాన్,యాసిన్ సొందు,అబ్దుల్ రజాక్,బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వరిగడ్డి కట్టే యంత్రం పంపిణీ

మునగాల, మార్చి 11 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన రైతు పరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై వరిగడ్డి కట్టే మెషీన్ (బేలర్) ను మంగళవారం పంపిణీ చేశారు.




జయసన్ కంపెనీకి చెందిన ఈ యంత్రం కోసం రైతు దరఖాస్తు చేసుకోగా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. రాజు మాట్లాడుతూ రైతులకు యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ పనులు సులభతరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తాడ్వాయి గ్రామ సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ, బుచ్చి పాపయ్య, ఉపసర్పంచ్ వట్టావుల సైదులు, కొండమీది సురేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

ఆలేరు మార్చి 11 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి



గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చారి హాజరై మాట్లాడుతూ శబరి పాలన విద్యార్థులలో క్లాసు నిర్వహణ నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ ఆదర్శంగా ఉండడం వంటి లక్షణాలు తాను స్వయంగా కలిగి ఉండడం ఇతరులకు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు వేడుకలు కూడా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో మంచి ప్రతిభ కనబరచాలని తెలిపారు. కలెక్టర్గా మధు ప్రియ, డీఈఓ గా వాణి, ప్రధాన ఉపాధ్యాయులుగా సాత్విక, వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రుద్ర, ఉపాధ్యాయులు శ్రీదేవి వనజ ,జగదీష్ ,విష్ణువర్ధన్, కల్పనా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హామీ నెరవేర్చే దిశగా చర్యలు.. మునగాలలో కట్టు కాలువ మరమ్మత్తులకు అంచనా సిద్ధం

మునగాల, మార్చి 11 (ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఉన్న కట్టు కాలువ మరమ్మత్తు పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించినట్లు మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడం, వర్షాకాలంలో నీటి నిల్వలు సక్రమంగా సాగేందుకు ఈ పనులు ఉపయోగపడతాయని తెలిపారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే నల్లమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో ఎన్ఎస్పీ ఎల్-33 నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఉన్న కట్టు కాలువకు మరమ్మత్తులు చేపట్టేందుకు ఎన్ఎస్పీ (కాలువలు, లిఫ్టులు, చెరువులు) విభాగానికి చెందిన ఏఈ శ్రీనివాస్ స్థలాన్ని పరిశీలించి అంచనా (ఎస్టిమేషన్) సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న నాయకులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# ముగిసిన మల్లన్న జాతర ఉత్సవం







**మెండోరా: మార్చి/ 11 (ప్రజా జ్యోతి):** మెండోరా మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ మల్లన్న జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. జాతర చివరి రోజు భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ముగిసాయి.జాతర సందర్భంగా గ్రామంలో పలు రోజులుగా ప్రత్యేక పూజలు, భజనలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాద వితరణ జరిగింది. గ్రామ పెద్దలు, యువకులు, కమిటీ సభ్యులు కలిసి భక్తులకు సేవలు అందించారు. జాతర సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

### డ్రోన్ ద్వారా మందుల

# పిచికారిని పరిశీలించిన కలెక్టర్

– ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని సదాశివ నగర్ మండలం లోని వ్యవసాయ క్షేత్రం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పంటలలో నానో యూరియాను డ్రోన్ సహాయంతో పిచికారీ చేయడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులు వేయవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు పంటల దిగుబడి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి డ్రోన్ టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు నానో యూరియా ప్రయోజనాలు, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానం గురించి వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





**నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్,ఉపాధ్యాయులుగా సాయిచరణ్,హయతి,కావ్య,అక్షిత,శ్రీనిధి,పిఈటిగా దయాకర్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం వలన విద్యార్థుల్లో బాధ్యత,నాయకత్వ లక్షణాలు,స్వీయ క్రమశిక్షణతో పాటు గురువుల ప్రాముఖ్యత తెలుస్తుందని,అలాగే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాలలోని 6వ,7వ తరగతి విద్యార్థులకు పాఠశాల బృందం తరపున పరీక్షా ప్యాడ్లు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ భౌతికయానికి

# ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాళులు





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం నివాళు లర్పించారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న షబ్బీర్ అలీ, మోహన్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించి సంతాపం వ్యక్తం చేశారు. ఆసుపత్రి అధికారులతో మాట్లాడి, మోహన్ రెడ్డి మృతదేహానికి దగ్గరుండి పోస్టుమార్టం ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూశారు. మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. పార్టీ ఒక బలమైన నాయకుడిని కోల్పోయిందని, వారి కుటుంబానికి ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఆడపిల్లలను చదివించండి

– ఎమ్మెల్యే భూపతి రెడ్డి – మహిళా ఉద్యోగులను సన్మానించిన ఎమ్మెల్యే
– మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

**నిజామాబాద్ రూరల్: మార్చి, 11 (ప్రజా జ్యోతి)** ఆడపిల్లలను ఉన్నతంగా చదివించినప్పుడే సంపూర్ణ మహిళా సాధికారత సాధ్యమవుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.బుధవారం టీఎన్జీవోఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, సంఘం జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ నేతృత్వంలో స్థానిక సంఘ భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు సంఘం నాయకులు పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమానికి హాజరైన నగర మేయర్ ఉమారాణి దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇటీవల టీఎన్జీవోఎస్ సంఘం కోసం తన నియోజకవర్గంలో ఎకరం భూమి కేటాయించినందుకు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సౌకర్యార్థం కళ్యాణ మండపం ఏర్పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి అంశాలను పరిష్కరించాలని సంఘం నాయకులు ఎమ్మెల్యేను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు రూపొందించినా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కాబట్టి ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేసి ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని సూచించారు.అలాగే ఉద్యోగులు తమ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను పెళ్లి పేరిట చదువులకు అడ్డుకట్ట వేయకుండా ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. అప్పుడే మహిళా సాధికారత నిజంగా సాధ్యమవుతుందని అన్నారు. తన నియోజకవర్గంలో మహిళల సౌకర్యార్థం సుమారు 160కి పైగా మహిళా సంఘ భవనాలు నిర్మించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, పార్టీ నాయకులు రామచందర్ గౌడ్, అంబర్ సింగ్, డివిజన్--1 కార్పొరేటర్ అగ్గు భోజన్న, టీఎన్జీవోఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారాం, రాష్ట్ర కార్యదర్శి పోలా శ్రీనివాస్, జిల్లా సహాయ అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నేతికుంట శేఖర్, మహిళా కార్యవర్గ సభ్యులు సునీత, ఇందిరా, గీతారెడ్డి, మంగమ్మతో పాటు మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు.. అప్రమత్తంగా ఉండాల్సిన సమయం..




**నిజామాబాద్ రూరల్: మార్చి, 11 (ప్రజా జ్యోతి)** వేసవికాలం ప్రారంభమవడంతో జిల్లాలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఉదయం నుంచే ఎండ కాస్త ఎక్కువగా ఉండగా, మధ్యాహ్నం సమయానికి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతూ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు అత్యవసర పనులు తప్ప బయటకు రావడానికి ఆసక్తి చూపడం లేదు.పట్టణాలు, గ్రామాల్లో మధ్యాహ్నం వేళల్లో రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాధారణంగా రద్దీగా ఉండే బజార్లు, వీధులు కూడా ఎండ కారణంగా నిశ్శబ్దంగా కనిపిస్తున్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు కూడా తమ పనులను ఉదయం లేదా సాయంత్రం సమయాల్లో పూర్తి చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.వేసవి ప్రభావం చిన్నపిల్లలు, వృద్ధులపై ఎక్కువగా పడే అవకాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధిక ఎండ కారణంగా దాహం, అలసట, తలనొప్పి, నీరసం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు తిరిగితే హాట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కూడా ఉందని తెలిపారు. అందువల్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.బయటకు వెళ్లే సమయంలో తలకు గుడ్డ లేదా టోపీ ధరించడం, గొడుగు వాడడం, తరచుగా నీరు తాగడం వంటి అలవాట్లు పాటించాలి. అలాగే చల్లని పానీయాలు, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్లరసాలు తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత ద్రవాలు అందుతాయని వైద్యులు సూచిస్తున్నారు. వేసవికాలంలో రైతులు కూడా తమ పనులను ఉదయం మరియు సాయంత్రం వేళల్లో చేసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మధ్యాహ్నం వేళల్లో పొలాల్లో పనిచేయడం కష్టంగా మారడంతో రైతులు ఎండ తగ్గిన తర్వాతే పనులు చేపడుతున్నారు. మరోవైపు పశువులకు తగినంత నీరు అందించేలా రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఎండ తీవ్రత కారణంగా చెరువులు, బావులు, కుంటల్లో నీటి మట్టం క్రమంగా తగ్గుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఈనెల ఆఖరి వరకు పొలాలకు కూడా నీళ్లు అందకపోవచ్చు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి పూర్తిగా ప్రారంభమైతే తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల నీటి వనరులను సంరక్షించడం, నీటిని వృథా చేయకుండా ఉపయోగించడం చాలా అవసరమని అధికారులు సూచిస్తున్నారు. ఇకపోతే వేసవికాలంలో పలు ప్రాంతాల్లో ఐస్‌క్రీమ్‌లు, చల్లని పానీయాలు, పండ్ల రసాలకు డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా పుచ్చకాయ, ఖర్బూజ వంటి పండ్లు ఎక్కువగా విక్రయాలు అవుతున్నాయి. వీటితో పాటు మజ్జిగ, నిమ్మరసం వంటి పానీయాలు కూడా ప్రజలు ఎక్కువగా తీసుకుంటున్నారు.వేసవికాలం మరింత తీవ్రంగా మారే అవకాశముండడంతో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

### చౌట్‌పల్లిలో ఉచితంగా

# గాలి కుంటూ నివారణ టీకాలు









**కమ్మర్‌పల్లి మార్చ్ 11,ప్రజా జ్యోతి.** కమ్మరపల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశువులకు గాలి కుంటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని చౌట్పల్లి గ్రామ సర్పంచ్ మహబూబ్ అలీ ప్రారంభించరు 26 గోజాతి, 140 గేదె జాతి పశువులకు ఉచితంగా గాలి కుంటూ నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యధికారి డాక్టర్ వసంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పకుండ ఆరు నెలలకు ఒక్కసారి టీకా వేయించుకోవాలని సూచించారు.జీవాలు గాలికుంటూ వ్యాధి భారిన పడటంతో నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్ళు ఏర్పడి నడవలేకపోవడం, పాల ఉత్తత్తి తగ్గిపోవడము, చుడి పశువులు అబారషన్స్ అవ్వడం వంటి లక్షణాలు ఏర్పడతాయి అన్నారు. రైతులు ముందు జాగ్రత్త కోసం తప్పకుండ గాలికుంటూ నివారణ టీకాలు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాట్ల విశాల్, రైతులు, పశువైద్య సిబ్బంది సత్యం, స్పరన్ గోపాలమిత్ర పాల్గొన్నారు.

### రెండు రోజుల్లో

# నర్సరీలకు గ్రీన్ షేడ్ ఏర్పాటు చేయాలి

– ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట్,మార్చి11(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో నర్సరీలు రెండు రోజుల్లో గ్రీన్ షేడ్ ఏర్పాటు చేయాలని ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు.బుధవారం రాఘవపల్లి గ్రామంలోని నర్సరీని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వేసవి కాలంలో రోజురోజుకి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని అందించి ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు.అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో గల నర్సరీలకు రెండు రోజుల్లో గ్రీన్ షెడ్ ఏర్పాటు చేయాలని,లేకుంటే చర్యలు తప్పవని పంచాయితీ కార్యదర్శులకు ఆదేశించారు.

### ఎర్రజొన్నకు

# యుద్ధానికి ముడివేసిన వ్యాపారులు

**ఆర్మూర్,మార్చ్ 11 ప్రజాజ్యోతి** ఆర్మూర్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యలయం లో బీజేపీ పట్టణ అధ్యక్షులు మందుల బాలు, అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు.ఇందులో కిసాన్ మోర్చా ముఖ్య నాయకులు నూతులశ్రీనివాస్, పాల్గోని ఇలా అన్నారు. ఎక్కడో జరుగుతున్నా యుద్ధనికి ఆర్మూర్ ప్రాంత జొన్న రైతులకు ఎలంటి సంబంధం లేదు మొన్నటి వరకు 3900 రూపాయల ఉన్న ధర ఇప్పుడు 3300 కు పడిపోవడం ఏంటని ఏద్దేవా చేసారు. జొన్నరైతులకు న్యాయంగా ధర కట్టించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వ్యాపారులు అంత ఒక్కటై రైతులకు ధర రాకుండా చేయడం కరెక్ట్ కాదు అని అన్నారు. రైతులకోసం పనిచేసే పార్టీలు ఇప్పుడు ఎటుపోయాయి అని అన్నారు. వ్యాపారులు రైతులనుండి ఎర్ర జొన్నలు కినుగోలు చేయాలనీ డిమాండ్ చేసారు. బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజ్యసభకు

# ఎన్నికైనందుకు శుభాకాంక్షలు



**ఆర్మూర్ మార్చ్ 11 ప్రజాజ్యోతి** ఆర్మూర్ తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వేంనరేందర్ రెడ్డి,ని ఈరోజు వారి నివాసంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి.

# నూతన ఆర్డీవోకు సన్మానం

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),మార్చి11(ప్రజాజ్యోతి);** ఎల్లారెడ్డి నూతన ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన రోడ్డ ప్రభాకర్ ను ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మర్యాదపూర్వకంగా కలిసి,పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో పరిపాలన మెరుగుపరచాలని, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవో ను కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగేశ్వర్,రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి ఎఫెక్ట్

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సు నియామకం





ప్రజాజ్యోతి
08 Mar 2026 - Page 8
ప్రభుత్వ ఆసుపత్రికి
పెద్ద రోగం...
మొదటి పేజీ తరువాయి...

**చిన్నకోడూరు, మార్చి11,(ప్రజా జ్యోతి):-** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి వేళల్లో డ్యూటీ డాక్టర్, స్టాఫ్ నర్సులు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల "ప్రజా జ్యోతి" పత్రికలో వార్త ప్రచురితమైంది. అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా పాముకాటు వంటి ఘటనలు జరిగితే చికిత్స అందించే సిబ్బంది లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారంటూ ప్రశ్నించడంతో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చిన్నకోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టాఫ్ నర్సును నియమించారు. దీంతో రాత్రి సమయంలో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండనున్నాయి. స్టాఫ్ నర్సు నియామకంతో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తూ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన "ప్రజా జ్యోతి" పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు సక్రమంగా అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## సెన్సెస్‌ను విజయవంతంగా పూర్తి చేయాలి




**సిద్దిపేట , మార్చి 11, (ప్రజాజ్యోతి)** జనాభా గణన అనేది ఒక ప్రాంతంలోని ప్రజల సంఖ్య, వయస్సు, లింగం, విద్య, ఆర్థిక స్థితి వంటి వివరాలను సేకరించే ముఖ్యమైన అధికారిక ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ కే హైమావతి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సెన్సెస్--2027 శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొని తహసిల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు జనగణన నిర్వహిస్తారని, అయితే 2021లో కరోనా కారణంగా జరగలేదన్నారు. సెన్సెస్--2027లో ఫేజ్--1లో గృహాల జాబితా, ఫేజ్--2లో జనాభా వివరాల సేకరణ జరుగుతుందని తెలిపారు. ఈసారి గణన పూర్తిగా డిజిటల్ విధానంలో మొబైల్ యాప్ ద్వారా నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో గణన ప్రక్రియను ఎమ్యునరేటర్లు, సూపర్వైజర్లు, చార్జ్ అధికారులు సమన్వయంతో నిర్వహిస్తారని తెలిపారు. మే నెలలో ఇండ్ల గణన ప్రారంభం కానున్నందున తహసిల్దార్లు, ఎంపీడీవోలు మూడు రోజుల శిక్షణను సక్రమంగా నేర్చుకుని నియమావళి ప్రకారం గణన నిర్వహించాలని సూచించారు. జిల్లాలో సెన్సెస్--2027ను విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలో ముందంజలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సిపిఓ దశరథ్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ సెన్సెస్ అధికారి రమాదేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉద్యాన టెక్నాలజీ సమాచార కేంద్రం ఏర్పాటు

– ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి




**ములుగు,మార్చి 11 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యాన రైతులకు అదనాతన శాస్త్రీయ సలహాలు సూచనలు అందించేందుకు గాను అన్ని అంకులతో కూడిన ఉద్యాన టెక్నాలజీ సమాచార కేంద్రాన్ని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో త్వరలోనే ఏర్పాటు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ దిలీప్ ఉద్యానవసిటీని సందర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు విస్తరణ సేవలు మరింత బలోపేతం చేయడానికి ఈ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలో టోన్ టెక్నాలజీని పంటల చీడ,పీడల నిఘా నియంత్రణ తద్వారా దిగుబడి నాణ్యత పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని వివరించారు. ఉద్యాన పంటలో మోడల్ డ్రోన్ వాడకం దేశానికి ఆదర్శంగా ఎదిగేందుకు రాష్ట్రానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ముత్యాల రంగంలో ఆవిష్కరణల పెంపొందింపు,అంకుర పరిశ్రమల ఏర్పాటుకు ఊతమిచ్చేదికే హార్ట్ ఇన్నోవేషన్ సెంటర్ నెలకొల్పుతామని చెప్పారు. ఉద్యానరంగంలో మొక్కలు నాటడం మొదలుకొని కోత,కోత అనంతరం విలువల జోడింపు వరకు స్టార్ట్ స్థాపనకు మేలైన అవకాశాలు ఉన్నాయని డాక్టర్ దిలీప్ తెలిపారు. రైతులు విద్యార్థులకు ఔత్సాహికులకు ఇవి బాగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ చీనా నాయక్, డి లక్ష్మీనారాయణ, డాక్టర్ సురేష్ కుమార్, శ్రీనివాసన్, వీరాంజనేయులు, సునందిని, ప్రొఫెసర్లు, అధికారులు పాల్గొన్నారు.

## నారాయణ ఖేడ్ కడ్పల్ పిట్లం బస్సు పునః ప్రారంభం

బండారి సంతోష్మ్మ సాయిలు



**కల్హే ర్. 11.మార్చి. ప్రజా జ్యోతి..** నారాయణఖేడ్–కడ్పల్– పిట్లం బస్సు సర్వీసును ఆర్టీసీ అధికారులు పునః ప్రారంభించారు. రహదారి బాగాలేని కారణంగా కల్హేర్ మండలం బీబీపేట్ వరకు కొనసాగుతున్న బస్సు సర్వీసును మళ్లీ తిరిగి పిట్లం వరకు నడపడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీబీపేట్ సర్పంచ్ బండారు సంతోషవ్వ సాయిలు కోరారు. బస్సు సక్రమంగా వచ్చేలా చూడాలని ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ ఆర్టీసీ సంస్థకు చేదుడుగావాదుడుగా సహకరించాలని. ప్రవేట్ వాహనాలలో ప్రయాణం ప్రమాదకరమని బస్సు ప్రయాణం క్షేమమని ప్రత్యేక బస్సు ప్రయాణాన్ని చేయాలని బిబిపేట్ సర్పంచ్ బండారి సంతోషమ్మ సాయిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులు చదువులో ముందుండాలి

– పాఠశాలకు గుర్తింపు తేవడమే విద్యార్థుల లక్ష్యం
– వేద సేవ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెటీరియల్ అందజేత
– ఉత్తమ ర్యాంకుల కోసం విద్యార్థులు పోటీ పడాలి
– వేద సేవా ఫౌండర్ సందీప్






**దుబ్బాక ప్రతినిధి, మార్చి 11 (ప్రజా జ్యోతి)** విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని వేద సేవ ఫౌండర్ సందీప్ అన్నారు. బుధవారం రోజున మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ పార్టీకి హాజరై 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సందర్భంగా, 40 మంది విద్యార్థినీ విద్యార్థులకు, ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చదువుకొని మార్కులు సంపాదించి చదువు చెప్పిన గురువుకు మరియు చదివించిన తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. విద్యార్థులు కేవలం చదువులో కాకుండా అన్ని రంగాల్లో ముందుండి పలువురికి ఆదర్శంగా నిలవారున్నారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు మంచిగా ఎగ్జామ్స్ రాసి పాఠశాలకు పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం చిన్నకోడూరు గ్రామానికి చెందిన యూట్యూబ్ సింగర్ స్వామికి పాఠశాల యాజమాన్యం గుజారే గుజారే పాట పాడి అనేకమంది గుండెల్లో నిలిచిపోయిన స్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మెరుపుల సాయికుమార్ గౌడ్, వనం రమేష్ , గోవింద్ గారి విష్ణువర్ధన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి





**సిద్దిపేట, మార్చి 11, (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో గ్రామాలకు సరైన నిధులు కేటాయించలేదని, సర్పంచ్‌లను అప్పుల పాలయ్యే పరిస్థితి తీసుకువచ్చిందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ విమర్శించారు. సిద్ధిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట నియోజకవర్గానికి 3 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు కావడం గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ తెలిపారు. ఈ నిధులను గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి వినియోగిస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నారని తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, పూజల గోపికృష్ణ, రాజ బహదూర్ రెడ్డి, ముద్దం లక్ష్మి, మహేందర్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ పేరుతో మోసపూరిత ప్రచారం

**సిద్దిపేట, మార్చి 11,(ప్రజా జ్యోతి):** సిద్దిపేట పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా తమ పేర్లకు ఇంటర్నేషనల్ అనే పదాన్ని జోడించి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నాయని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆరోపించింది. ఈ తరహా పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాచారం శేఖర్, కార్యదర్శి గుడిగందుల రవి పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పాఠశాల ఇంటర్నేషనల్ అనే పేరును ఉపయోగించాలంటే అంతర్జాతీయ గుర్తింపు ఉన్న బోర్డుల నుండి అనుబంధం ఉండాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి పత్రంలో ఉన్న పేరును మాత్రమే పాఠశాల బోర్డులు, ప్రకటనల్లో ఉపయోగించాలి. అదనపు పదాలు చేర్చడం చట్టవిరుద్ధమని అన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పెద్దపెద్ద హోర్డింగులు, కటౌట్లు ఏర్పాటు చేసి ఇంటర్నేషనల్ పేరుతో ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయని విమర్శించారు. కేవలం పేరును చూసి భారీ ఫీజులు, డొనేషన్లు చెల్లించి మోసపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలను చేర్పించే ముందు పాఠశాలకు అంతర్జాతీయ గుర్తింపు ఉందా, ప్రభుత్వ రికార్డుల్లో పాఠశాల పేరు ఎలా ఉందో, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ,అవసరమైన వసతులు ఉన్నాయో పరిశీలించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు నోటీసులు జారీ చేసి, అవసరమైతే గుర్తింపు రద్దు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నాకిష్టమైన ప్రాంతం ఖేడ్ అభివృద్ధి

– నిధులు మంజూరులో ముందు వరుసలో ఉంటా
– ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డితో మంత్రి వివేక్ వెంకటస్వామి



**నారాయణఖేడ్ మర్చి 11 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల నిధుల మంజూరు కొరకు మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సగృహంలో ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి బుధవారం కలిసి ఖేడ్ ప్రాంతశీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా కార్మిక శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి నారాయణఖేడ్ నియోజకవర్గా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు కొరకై కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నారాయణఖేడ్ ప్రాంతం అంటే నాకు ఇష్టమని అభివృద్ధి నిధులు మంజూరులో ముందు వరుసలో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నంగునూరు, మార్చి 11 (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని పాలమాకుల ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు విద్యార్థులే ఉపాధ్యాయులు గా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించుకున్నారు కలెక్టర్ గా డిఇఓగా వివేక్ డిప్యూటీ డి ఈ ఓ గా శ్రావ్య ఎంఈఓ గా శ్రవణ్ కుమార్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా హర్షవర్ధన్ ప్రధాన ఉపాధ్యాయులుగా శ్రావణి లుగా వ్యవహరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత ఉపాధ్యాయులు ఇందిరా భాగ్యలక్ష్మి ప్రసన్న ప్రణీత లు పాల్గొన్నారు.

## మాచాపూర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**సిద్దిపేట రూరల్, మార్చి 11, (ప్రజాజ్యోతి):** ప్రాథమికోన్నత పాఠశాల మాచాపూర్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని రెడ్డి యశస్విని ప్రధానోపాధ్యాయురాలిగా, శివతేజ ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉపాధ్యాయులుగా రిత్విక్, బాలాజీ, సాత్విక్, తారకరామ్, మల్లికార్జున్, రక్షిత, సృజన, కరీమా తదితర విద్యార్థులు తరగతులను నిర్వహిస్తూ బోధనలో చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు ఎంతో ఆత్మవిశ్వాసంతో పాఠాలు బోధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్యాల జనార్దన్ రెడ్డి ,ఉపాధ్యాయులు రాధిక, వసంత, రాజయ్యలతో కలిసి పర్యవేక్షించారు.

## ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేని జిల్లా అధికారులు

– వెంకట్రావుపేట చౌరస్తాలో వెంటనే మెడికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్యాంక్ ఏర్పాటు చేయాలి
– ప్రజా సంఘాలు, పార్టీల డిమాండ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 11** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని వెంకట్రావుపేట గ్రామ చౌరస్తా సుమారు 20 గ్రామ పంచాయితీలకు మెన్ అడ్డా. అక్కడ ప్రతి రోజు స్వచ్ఛమైన గిరిజన రైతులు కూరగాయలు అముతారు. 20 గ్రామాల ప్రజలకు కేంద్రంగా ఉన్న వెంకట్రావుపేట చౌరస్థ నర్సాపూర్ కౌడిపల్లికి మధ్యలో ఉన్నది. కానీ ఈ ప్రాంతంలో ప్రజలకు అవసరైన సేవలు అందడంలో మాత్రం పాతాళ లోకానికి దెగర్లో ఉన్నారు. ప్రజలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే నర్సాపూర్ ఏరియా దవాఖానకు లేదా కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వేలాలి. దీనిమూలంగా ప్రజలు, గర్భిణీ స్త్రీలు మెరుగైన వైద్యం అందడంలో తీవ్ర ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంక్‌ల కోసం వేళల్సి వస్తే కౌడిపల్లి, నర్సాపూర్ వేళల్సి వస్తుంది. దీనిమూలంగా దూరప్రాంతంలో ఉన్న గ్రామాలకు, తండా పంచాయతీ లలో ఉన్న ప్రజలు రోజంతా సమయం కేటాయించాల్సి వస్తుంది. ప్రతి నెల నెల డ్వాక్రా మహిళలు గ్రూప్ డబ్బులు కట్టడానికి అనేక ఇబ్బందులు ఎదురకొంటున్నారు. బ్యాంక్ వెంకట్రావుపేట లో ఏర్పాటు చేస్తే రైతులకు, ప్రజలకు, మహిళలకు చాలా ఉపయోగం జరుగుతుంది. వెంటనే జిల్లా అధికారులు స్పందించి బ్యాంక్ సౌకర్యం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలనీ సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, మాలమహానాడు సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి సంజీవ, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు శివ ఊరట్ల , కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు పాషా, మాలమహానాడు నాయకులు ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు భిక్షపతి కోరారు.

## వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 11 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసరించి " ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొల్చారం నందు వైద్య శిబిరము నిర్వహించారు. వైద్య శిబిరానికి వివిధ రకాల స్పెషలిస్ట్ డాక్టర్లు 1 డాక్టర్ శ్రేయ గైనకాలజిస్ట్,2. డాక్టర్ వైష్ణవి పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ రవళి కంటి నిపుణురాలు, డాక్టర్ వర్ష ఆర్థోపెడిక్ , డాక్టర్ రాఘవేందర్ జనరల్ ఫిజీషియన్ , డాక్టర్ రాజశేఖర్ డెంటల్ ఆసుపత్రి కి విచ్చేసి మన ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలను అందర్నీ పరీక్షించి అందించారు. ల్యాబ్ పరీక్షలు కూడా చేయించారు. అదేవిధంగా ఎవరికైనా ఇంకా సమస్యలు ఉంటే జిజి హెచ్ మెదక్ కు రిఫరల్ చేయడం జరిగిందన్నారు. చూపించుకున్న పేషంట్ల సంఖ్య 215 మందిని చూడడం జరిగిందన్నారు. అదేవిధంగా క్యాంపును ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమేష్ , ఎస్ మదన్మోహన్ ఎం పి హెచ్ ఇ ఓ సూపర్వైజర్స్ మార్తా,యేసుమని, శాంతి కుమార్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# 8వ వార్డులో మురికి చెట్లు, చెత్త తొలగింపు





**పరిగి, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ హబీబ్ వున్నిసా అయ్యుబ్ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమీపంలో ఉన్న మురికి చెట్లు అలాగే పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కాలనీల్లో పరిశుభ్రత అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్, మాజీ వార్డ్ సభ్యులు అక్బర్, సర్వర్, కాలనీ వాసులు వడ్డె అంజి, అనిల్, ఇర్ఫాన్, పీఆర్ సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్లకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

**డా. మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి మార్చి 11(ప్రజా జ్యోతి):** వికారాబాద్ లైసెన్స్డ్ సర్వేయర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బాధ్యతలు అప్పగించి వేతనాలు చెల్లించాలని వికారాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లాకు చెందిన లైసెన్స్డ్ సర్వేయర్లు ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లైసెన్స్డ్ సర్వేయర్లకు ఇచ్చిన హామీకి ఎనిమిది నెలలు గడిచినా ఇప్పటికీ బాధ్యతలు అప్పగించకపోవడం, వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో ఇచ్చిన హామీలు పేపర్‌పైనే మిగిలిపోయాయని, అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాదాపు పది వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను అయోమయంలోకి నెట్టి రోడ్డున నిలబెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలోనే 97 మంది లైసెన్స్డ్ సర్వేయర్లు ఉన్నారని, వారికి తగిన న్యాయం చేయాలని స్పీకర్‌ను కోరారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గుర్తుచేసుకుని వాటిని అమలు చేయాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి హామీ ప్రకారం లైసెన్స్డ్ సర్వేయర్లకు బాధ్యతలు అప్పగించి వేతనాలు చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పట్టణ జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్, లైసెన్స్డ్ సర్వేయర్ల మండల అధ్యక్షుడు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత





**కొడంగల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మరియు శ్రీ బాలాజీ కేజీ స్కూల్లో బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా , ఎంఈఓ రామ్ రెడ్డిల చేతుల ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ మరియు ఎంఈఓ రామ్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిఖిల్ కుమార్ విద్యార్థినీ, విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. అలాగే కష్టపడి చదివి తమ తల్లిదండ్రులు మరియు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సమాజంలో గర్వకారణంగా నిలవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేసిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ సంఘ నాయకులకు మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ గుప్తా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు ఉపయుక్తంగా రంజాన్ తోఫా : ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయినపల్లి, మార్చి 11. (ప్రజాజ్యోతి) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం బుధవారం తాడుబందు మసీదు వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సరుకులతో కూడిన రంజాన్ తోఫాను అందజేస్తుందని తెలిపారు. ఈ పథకం పేద మరియు మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గం నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, అబీద్, కరణ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ నస్కల్‌లో షీ టీం అవగాహన కార్యక్రమం








**మహిళల భద్రతపై పోలీసుల చైతన్యం**

**పరిగి, మార్చి 11 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా, అలాగే పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజీవిబి నస్కల్ పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీం ఇన్‌చార్జ్ శ్రావంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఒ బి. మోహన్ కృష్ణ, కేజీవిబి స్పెషల్ ఆఫీసర్ సఫియా సుల్తానా బేగం, స్థానిక సిహెచ్ సి డాక్టర్ సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు తోపాటు ఉపాధ్యాయులకు మహిళల భద్రత, చట్టాలు అలాగే సమాజంలో జరుగుతున్న వివిధ నేరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, అత్యవసర సహాయ నంబర్లు డయల్ 100, షీ టీం -- 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ 1930) విస్తృతంగా వివరించారు. విద్యార్థినులు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీవిబి ఉపాధ్యాయులు, విద్యార్థినులు, షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్‌ను సంవత్సరానికి మూడుకే పరిమితం చేయాలి

**ఉస్మాన్ అలీ, పిఎస్ హెచ్ ఎం ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**



**పరిగి, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ పాఠశాల విద్యా సంవత్సరం ప్రారంభ సమయంలో జూన్ నెల మొదటి వారంలో మొదటిసారి, సంగ్రహణాత్మక మూల్యాంకనము ఎస్ఏ వన్ తర్వాత అక్టోబర్ లేదా నవంబర్ నెలలో రెండవసారి, ఎస్సే టు తర్వాత విద్యార్థుల పరీక్ష ప్రగతి పత్రములు ఇచ్చు సమయంలో ఏప్రిల్ నెలలో మూడవసారి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వ హించే విధంగా వచ్చే విద్య సంవత్సరం అకాడ మిక్ క్యాలెండర్ ప్రభుత్వం రూపొందించాలని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్ అలీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు 90 శాతం మంది వ్యవసాయదారులు, వ్యవ సాయ కూలీలు ఇతరత్రా జీవనోపాధి వృత్తులు చేస్తుంటారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల వారి ఇండ్ల వద్దకు వెళ్లి సమావేశానికి రండి అని ఆహ్వానిస్తే.... కూలి పనులకు వెళ్తున్నాం సమావేశానికి పాఠశాలకు మేము వస్తే కూలీ డబ్బులు రావు సార్ రేక్కాడితేనే గాని డొక్కాడని పరిస్థితి, ఇలాంటి పరిస్థితులలో ప్రతి నెల మూడో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వ హించడం ఇటు ప్రధానోపాధ్యాయులకు, సమా వేశానికి రావడానికి తల్లిదండ్రులకు ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం ఇటు ప్రధానోపాధ్యాయుల పరంగా అటు తల్లిదండ్రుల ఉపాధి మార్గాలను దృష్టిలో పెట్టుకొని వారు సమావేశానికి రావడానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ 3 (మూడు) మాత్రమే నిర్వహించాలని తెలియజేశారు.

# దానం నాగేందర్, కడియం శ్రీహరికి క్లీన్ చీట్ ఇవ్వడం అప్రజాస్వామ్యం

**- ఆయన తీరు శాసనసభాపతి పదవికి కళంకం - డా. మెతుకు ఆనంద్**




**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 11(ప్రజా జ్యోతి):** పార్టీ ఫిరాయింపుల కేసులో దానం నాగేందర్, కడియం శ్రీహరికి క్లీన్ చీట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని డాక్టర్ మెతుకు ఆనంద్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికి క్లీన్ చీట్ ఇవ్వడం అప్రజాస్వామ్య చర్యగా ఆయన పేర్కొన్నారు. పార్టీ మార్పులను నియంత్రించాల్సిన స్పీకర్ వారికి మద్దతు పలకడం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కినట్టేనని ఆయన అన్నారు. కావాలనే వారి అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేశారని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారినట్టు పలువురు ఎమ్మెల్యేలు గతంలో సామాజిక మాధ్యమాల్లో స్వయంగా పోస్టులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే అనేక సమావేశాల్లో కూడా పార్టీ మారినట్లు వారు స్వయంగా ఒప్పుకున్నారని తెలిపారు. పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ తరఫున ప్రచారం చేసినా క్లీన్ చీట్ ఇవ్వడం ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాలు స్పీకర్‌కు కనబడటం లేదా, వినపడటం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సీఎం చేతిలో కీలుబొమ్మగా మారారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంలో రాజకీయ నైతికతను పక్కన పెట్టి, సాంకేతిక కారణాలు చూపుతూ క్లీన్ చీట్ ఇవ్వడం ద్వారా శాసనసభాపతి పదవికి కళంకం తెచ్చారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం నేర్పిస్తారని డా. మెతుకు ఆనంద్ హెచ్చరించారు.

# వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన





**కొడంగల్ మార్చ్ 11 ప్రజా జ్యోతి :** బుధవారం కోడంగల్ మండలము పర్సాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ రాధ శ్రీనివాస్ రెడ్డి గారి అధ్యక్షతన రైతు వేదికలో వ్యవసాయ శాఖ వికారాబాద్ జిల్లా కొడంగల్ డివిజన్ ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ బి టీ టి వారి ఆధ్వర్యంలో బిఫ్ఏసి, ఆర్‌పిల్ (రికగ్నేషన్ ఆఫ్ ప్రేయర్ లెర్నింగ్)నైపుణ్యత కొరకకు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి టి. రాజారత్నం గారు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పై బిఫ్ఏసి మెంబర్లకు మరియు ఆర్ పి ల్ శిక్షణ కార్యక్రమంలో రైతులకు సాంకేతిక పరమైన విషయాలు తెలియజేశారు. నేటి కార్యక్రమం లో వ్యవసాయ రంగంల్లో వస్తున్న కొత్త పద్ధతులు , వ్యవసాయ యాంత్రీకరణ లో నవీన మార్పులు మరియు నానో యూరియా డి ఏ పి వంటి వాటిని ఉపయోగించుకోవసిన అవశ్యకత గురించి రైతులకు తెలియజేశారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (TRVK) నుండి విచ్చేసిన శాస్త్రవేత్త డా.టి.రాజేశ్వర్ రెడ్డి గారు వరిలో కొత్త అధిక దిగుబడి ఇచ్చే వంగడాల గురించి, ఇతర పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం మరియు నూనె గింజల పంటల సాగుగురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే శంకర్ రాథోడ్ గారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా ఉన్న సదుపాయాలు మరియు రాయితీపై రైతు సంఘాలకు డ్రోన్ లు అందుబాటులో ఉన్నాయని, ఆత్మ సాంకేతిక యాజమాన్య సంస్థ కింద ఈ సంవత్సరం విడుదల చేయబడిన రైతుల శిక్షణ కార్యక్రమాలను బి ఫ్ ఏ సి ఫ్మెంబర్ల తీర్మానం తో మండలాల వారిగా కేటాయించడం జరిగింది అని తెలియజేశారు. తరువాత రైతు క్షేత్రం లో పంటలపై పిచికారి చేయు డ్రోన్ పనితీరు విధానం గురించి రైతులకు ప్రత్యక్షంగా డెమో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కొడంగల్ డివిజన్లోని మండల వ్యవసాయ అధికారులు ఎన్ శ్రీలత, ఎన్ పొలప్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ స్టాఫ్ బిటీమ్ కె బాలకృష్ణ, ఎటిఎం ఎ వినోద్, నానో డిఏపి కొరమడల్ ప్రతినిధులు ప్రసాద్, శ్రీకాంత్, మరియు నానో యూరియా ప్రతినిధులు ఇఫ్కో చంద్రం, స్పిక్ హుస్సేన్, డ్రోన్ (వయోమిక్) ప్రతినిధులు హేమంత్ రాజు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# హెచ్ బీ కాలనీ ఫేజ్-2 కమ్యూనిటీ హాల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, - మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్**





**ఉప్పల్ మార్చ్ 11 ప్రజాజ్యోతి :** మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్ బీ కాలనీ ఫేజ్-2 కమ్యూనిటీ హాల్‌లో మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులను శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ చేసి మహిళా మణులతో మహిళా దినోత్సవం జరుపుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ మహిళా నాయకులను గౌరవించుకోవడం మన బాధ్యత అని, మహిళలు లేనిదే సృష్టి లేదని అన్నారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం కల్యాణలక్ష్మి, ఆరోగ్య మహిళ, ఒంటరి మహిళ, మాతా శిశు పథకాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో ముందున్నారని కొనియాడారు. ఒక మహిళ బావుంటే ఆ కుటుంబం బావుంటుందని, ఒక కుటుంబం బావుంటే ఆ గ్రామం బావుంటుందని, అలా దేశం బావుండాలంటే సమాజంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, అలాగే మహిళలు రాజకీయాల్లో కూడా ఉండాలన్న గొప్ప సంకల్పంతో చట్ట సభలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, దేవేందర్ కుమార్, చారి, బాలయ్య గౌడ్, నవీన్ గౌడ్, కుమార్, రామక్రిష్ణ, కిరణ్, కుమార్, జయపాల్, నవీన్, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, పర్వీన్, జ్యోతి, రత్నమాల, లక్ష్మీ, దప్పు లక్ష్మి, భారతి, అలివేలు, శారద, సృజన, కొమురమ్మ, స్వరూప, శోభా, సంతోష, లావణ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి ఉప్పల్ కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు

**- ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డిని కలిసిన నాయకులు**

**- సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నేత వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.**





**ఉప్పల్ మార్చ్ 11 ప్రజాజ్యోతి :** వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక అయిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేం నరేందర్ రెడ్డిగారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బజార్ జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి లింగం పల్లి రామకృష్ణ ఈగ ఆంజనేయులు ముదిరాజ్ తుమ్మల దేవి రెడ్డి డిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాలగూడలో తీవ్ర విద్యుత్ సమస్య

**సమస్య పరిష్కారం కోరుతూ ఏఈకి గ్రామస్తుల వినతిపత్రం**



**చేవెళ్ల మార్చి 11(ప్రజాజ్యోతి):** చేవెళ్ల మండలం అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ బుధవారం విద్యుత్ శాఖ ఏఈ రాజశేఖర్ కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు ఒరిగిపోవడంతో పాటు వైర్లు కూడా దెబ్బతిన్నాయని గ్రామస్తులు తెలిపారు. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనన్న భయం నెలకొందని పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందని, తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ సమస్య కారణంగా గృహ అవసరాలు, వ్యవసాయ పనులు కూడా దెబ్బతింటున్నాయని గ్రామస్తులు వాపోయారు. వెంటనే స్పందించి ఒరిగిపోయిన స్తంభాలను సరిచేసి, పాడైన వైర్లను మార్చి గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని విద్యుత్ అధికారులను వారు కోరారు.

## కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అగ్నిప్రమాదం..

**- సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం..**




**కాప్రా, మార్చి 11 (ప్రజాజ్యోతి) :** కాప్రా సర్కిల్ పరిధిలోని సౌత్ కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కార్యాలయం నుంచి మంటలు ఎగసిపడుతున్నట్లు గమనించిన అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈ సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో కార్యాలయంలోని ఫర్నిచర్, పత్రాలు మరియు ఇతర సామగ్రి దగ్ధమై సుమారు రూ.8 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అసోసియేషన్ సభ్యుల వివరాల ప్రకారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల వరకు కార్యాలయంలో ఉన్నామని, అనంతరం ఇంటికి వెళ్లిన తర్వాత ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి, దీనికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## శ్రీరామ నవమి కల్యాణ క్రతువు ప్రారంభం

చర్ల , మార్చి 11(ప్రజా జ్యోతి): చర్ల మండలంలో బుధవారం ఆయిల్ బంక్ ఏరియాలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా పసుపుకొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ బంక్ ఏరియాలోని మారుతీ నగర్ లో శ్రీ అభయాంజనేయ స్వామి వారి



ఆలయం నిర్మించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాబోయే పరాభవ నామ సంవత్సరంలో శ్రీరామనవమి వేడుకను పురస్కరించుకొని బుధవారం ఆలయంలో గణపతి పూజ, సీతారాములకు పంజామృతాభిషేకములతో పూజా కార్యక్రమాలు నిర్వహించి పసుపు కొట్టే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించామని ఈ పసుపు కొట్టే కార్యక్రమంతో శ్రీరామనవమి కల్యాణ క్రతువు కార్యక్రమాలు మొదలవుతాయని కావున భక్తులందరూ పాల్గొని ఆ సీతారామచంద్ర స్వామి వారి యొక్క అనుగ్రహాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి వారి దేవాలయానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి పసుపు కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించి సీతారామ చంద్ర స్వామివారి ఆశీస్సులు పొందారు .

## తెలంగాణ క్రీడా పాఠశాల 4వ తరగతి ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు

**మార్చి 13 నుంచి ఎంపిక : ఎంఈఓ ఉండేటి ఆనంద కుమార్ వెల్లడి**

అన్నపురెడ్డిపల్లి, మార్చి 11, ప్రజా జ్యోతి: అన్నపురెడ్డిపల్లి మండలంలో తెలంగాణ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం మార్చి 13 నుంచి 17వ తేదీ వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ఎంపికలు నిర్వహించను



న్నట్లు మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ తెలిపారు. ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఈ ఎంపికలలో పాల్గొనాలని ఆయన సూచించారు. తెలంగాణ క్రీడా పాఠశాలలు హకీంపేట, మేడ్చల్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాలలో ఉన్నాయని తెలిపారు. ఈ ఎంపికలను మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు సున్నం కృష్ణారావు, లకావత్ జయరాం, వ్యాయామ ఉపాధ్యాయులు శీలం శ్రీనివాస్, వగ్గేలా స్వాతి నిర్వహిస్తారని తెలిపారు.

## ఆశ్రమ పాఠశాల,మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ లో వైద్య శిబిరం

టేకులపల్లి,మార్చి11,ప్రజాజ్యోతి :<టేకులపల్లి మండల సులానగర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలోని బుధవారం కోయిగూడెం ఆశ్రమ పాఠశాల, మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్ వైద్య శిబిరం నిర్వహించి



ప్రత్యేక పరీక్షలు చేసి పిల్లలకు చికిత్సను అందించారు.పదవ తరగతి పరీక్షా సమయంలో పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం వంటశాలను, స్టోర్ రూమును పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కూరగాయలను పరిశుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే వంటకు ఉపయోగించాలని వంటవారికి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్,స్థానిక ఎంపీడీవో మల్లీశ్వరి, ప్రిన్సిపల్ రవీందర్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

ఇల్లందు టౌన్, మార్చి 11, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలు, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ సూచనల మేరకు మున్సిపల్ పరిధిలోని, 7వ వార్డులో కౌన్సిలర్ గోపగాని రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. ఆడెపు ఎల్లయ్య ఇంటి పక్కన గల బాక్స్ డ్రైనేజీ లో మున్సిపల్



సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సుబ్బలక్ష్మి , జవాన్ లక్ష్మణ్, శానిటేషన్ సిబ్బంది వంశీ, భారతి, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుమ్ము రేపుతున్న భారీ కంకర టిప్పర్స్

**రోడ్లపై ఎండబోసినట్లుగా కంకర రాళ్లు**

**కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్ గా అబ్దుల్లాపూర్ మెట్టు**

**నిబంధనలకు నీళ్లు వదులుతున్న టిప్పర్స్ డ్రైవర్లు**

**చోద్యం చూస్తున్న రంగారెడ్డి జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ)అధికారులు**

**సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ ప్రజల విజ్ఞప్తి**

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి11(ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల,చిన్న రావిరాల గ్రామాల గ్రామాలతో పాటుగా సత్తుపల్లి చౌరస్తా సమీపంలో పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇక్కడ సమీపంలో ఉన్న క్రషర్ మిషన్స్ నుండి కంకర,డస్ట్ నిత్యం వందల ట్రిప్పులు పౌడర్ ను ట్రిప్పర్స్ లో లోడ్ చేసి భవన నిర్మాణాలకు,నూతన రోడ్ల నిర్మాణ పనులకు సరఫరా చేస్తూ ఉంటారు.ఈ పౌడర్ తరలించే క్రమంలో ట్రిప్పర్ డ్రైవర్లు కంట్రోల్ పొల్యూషన్ బోర్డ్(పిసిబి) నిబంధనలు ఉల్లంఘించి యదేచ్ఛగా పౌడర్ రవాణా చేస్తున్నారు.స్టోన్ క్రషర్ మిషన్ నుండి పౌడర్ లోడ్ అయిన తర్వాత రోడ్డుపై వెళ్లే క్రమంలో ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా గాలి కాలుష్యం కాకుండా వాహనానికి టార్పాలిన్ కవర్ ఏర్పాటు చేసుకోవాలి,లేదా




దుమ్ము చెలరేగకుండా పౌడర్ పై నీరు చల్లాలి.కానీ టిప్పర్ డ్రైవర్లు ఇలాంటి కనీస జాగ్రత్తలు ఏమీ పాటించకుండా ఇష్టరాజ్యంగా ప్రవర్తిస్తుండడంతో స్టోన్ పౌడర్ గాలిలో చేరి వాయు కాలుష్యానికి దారితీస్తుంది. ఇంతే కాకుండా ఈ వాహనం పక్కనుండి ఇతర వాహనాలు వెళ్లే క్రమంలో దుమ్ము వాహనదారుల కళ్ళలోకి చేరడంతో కంటి సమస్యలు,ముక్కు లోకి వెళ్లడంతో శ్వాసకోశ సమస్యలు తలెత్తే ఆస్కారం అధికంగా ఉంటుంది. అంతేకాకుండా వీళ్ళ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా కంకర రోడ్లపై కుప్పలుగా పడుతుండడంతో ఈ రోడ్లపై రాకపోకలు కొనసాగించే ద్విచక్ర వాహనదారులు కంకర పై నుండి వెళ్లి అదుపుతప్పి క్రిందపడి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సద్దుపల్లి చౌరస్తా వద్ద ఒక్క పది నిమిషాలు నిలబడితే ఇక్కడ పరిస్థితి



ఎంత అధ్వానంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది. అబ్దుల్లాపూర్ మెట్టు నుండి బండ రావిరాల,చిన్న రావిరాల



గ్రామాల వైపు వెళ్లే టిప్పర్లు రాత్రి వేళల్లో మితిమీరిన వేగంతో వెళుతుండడంతో అసలే చిన్నగా ఉండే ఈ రోడ్లపై వెళుతున్న వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.రాత్రి వేళల్లో ఈ టిప్పర్ల రాకపోకలు జోరుగా కొనసాగుతుండడంతో నలుపు రంగులో ఉండాల్సిన తారు రోడ్లు సున్నం వేసిన గోడ లాగా దర్శనమిస్తున్నాయి. ఇటీవల అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఒక వైద్య అధికారి మాట్లాడుతూ స్కూల్లో చదువుతున్న విద్యార్థినిలు ఆరోగ్య



సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అందుకు కాలుష్యం కూడా ఒక ఒక కారణం కావచ్చు అని ఆ వైద్యాధికారి తనలోని అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవలసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్(పిసిబి) రంగారెడ్డి జిల్లా అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. భారీ ట్రిప్పర్స్ డ్రైవర్స్ రోడ్లపై అధిక బరువు కలిగిన మెటీరియల్ తరలించడంతో తారు రోడ్ల సైతం దెబ్బతిని ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలంటూ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దడ పుట్టిస్తున్న పోలీసు బాస్

**అవినీతి పరుల గుండెల్లో వణుకు**

**నేరం చేయాలంటే భయపడుతున్న రౌడీ షీటర్లు**

**అదిలాబాద్ సూపర్ హీరో ఎస్పీ అఖిల్ మహజన్**

**బాధ్యతలు చెప్పట్టి 1 సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనం**



అదిలాబాద్ టౌన్, మార్చి 11 ( ప్రజా జ్యోతి ): అదిలాబాద్ జిల్లా ఎస్పీగా అఖిల్ మహాజన్ బాధ్యతలు చేపట్టి సంవత్సరకాలం పూర్తయింది. సంవత్సర కాలంలోనే తనకంటూ ప్రత్యేక స్థానాన్ని అదిలాబాద్ ప్రజల గుండెల్లో నిలుపుకున్నారు. అక్రమార్కుల భరతం పట్టడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. నేరస్తుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు. రౌడీ షీటర్లకు, భూకబ్జా దారులకు, దొంగతనాలు చేసేవారికి , ఎంతటి నేరస్తులైన, వారికి రాజకీయ అండ ఉన్న లెక్కచేయకుండా,చట్టం దృష్టిలో తప్పు చేసినవాడు ప్రతి ఒక్కరు నేరస్థులే అని వారికి తగిన శిక్ష విధిస్తున్నాడు. అదిలాబాద్ జిల్లాలో ఎస్పీగా అఖిల్ మహాజన్ మొదట బాధ్యతలు చేపట్టిన తర్వాత పోలీస్ శాఖలో అనేక మార్పులు తీసుకొచ్చాడు. ఉద్యోగులంతా క్రమశిక్షణతో పనిచేసేలా చర్యలు తీసుకున్నాడు. మొదటగాఎస్పీ వెల్లడిస్తూ ప్రజలలో పోలీస్ అంటేనే భయంలా కాకుండా, భరోసాల ఉండాలని వెల్లడించారు. పోలీస్ స్టేషన్ కు బాధితులు వస్తే వారిని గౌరవించి వారి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. అప్పుడే ప్రజలకు పోలీసుల పైన పూర్తి నమ్మకం కలుగుతుందన్నారు. ఖాకి డ్రెస్ వేసుకున్నందుకు మనం నిజాయితీగా ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా బాధితులకు అండగా నిలవడమే మన కర్తవ్యం అని అన్నారు. మహిళల భద్రతకు షీ టీం, పోలీస్ అక్క వంటి కార్యక్రమాలతో బాలికలు, యువతీలకు అండగా నిలుస్తున్నాడు. ఇక రాత్రి వేళల్లో ప్రజలు అనవసరంగా తిరగకుండా ప్రత్యేక గస్తిని నిర్వహిస్తున్నారు. అలాగే మైనర్లు వాహనాలు నడిపితే దొరికిన వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాడు . మొదటిసారి కౌన్సిలింగ్ అని తర్వాత అదే పని చేస్తే ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. పిల్లలు ఏమి చేస్తున్నారు తప్పు చేయకుండా చూసుకునే




బాధ్యత తల్లిదండ్రులదని అన్నాడు.

( మెసేజ్ యువర్ ఎస్పీకి స్పందన )

దూర ప్రాంతంలో ఉన్నవారు, ఎలాంటి సమస్య అయినా సమాచారాన్ని వాట్సాప్ నంబర్ 8712659973 కు తెలియజేసేందుకు వీలు కల్పించారు. సమాచారం అందించిన వారి వివరాలను గొప్యం గా ఉంచుతున్నాడు.

(ఎస్పీగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు)

ఆపరేషన్ ప్రభుత్రా, మెసేజ్ యువర్ ఎస్పీ , పోలీస్ అక్క, రౌడీ మేళా, షీ టీం, మైనర్ డ్రైవింగ్ పై కౌన్సెలింగ్, అభయమై టాక్సీ ఇన్ సేఫ్, బాధితులకు ప్రతి సోమవారం ఎస్పీ క్యాంప్ ఆఫీసులో నేరుగా తనను కలిసి అర్జీలు స్వీకరించి, సమస్యలను పరిష్కరిస్తున్నాడు.

జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలను పూర్తిగా రూపుమాపడం దిశగా పని చేస్తున్నాడు. అక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఏదైనా సమాచారం ఉంటే తమ వాట్సాప్ నంబర్ 8712659973 తెలియజేయాలని చెప్పారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గొప్యం గా ఉంచుతామన్నాడు. రియల్ ఎస్టేట్ మోసాలపై కఠినంగా వ్యవహరించడం. గంజాయి,మట్కా, ఆన్లైన్ బెట్టింగ్, అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాడు. అలాగే ముఖ్యంగా అదిలాబాదులో గతం నుండి ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్, శివాజీ చౌక్ లో వీధి వ్యాపారులు ప్రధాన కూడలిలో పండ్ల బండ్లు తోపుడు బండ్లు చిరు వ్యాపారులు పెట్టడంతో ట్రాఫిక్ సమస్య అధికమైంది. ప్రజలు తిరగాలంటే ఆ ఏరియాలో చాలా ఇబ్బందిగా ఉండేది. ఆ సమస్య ఎస్పీ దృష్టికి వెళ్లడంతో, దాని వెంటనే పరిష్కరించి, చిరు వ్యాపారులకు కూడ నష్టం కాకుండా వారికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ట్రాఫిక్ సమస్యను తీర్చారు. ఇప్పటివరకు ఏఎస్పీ హయంలో కానీ సమస్యను, తన హాయంలో పరిష్కరించి అదిలాబాద్ ప్రజల గుండెల్లో నిలిచి అదిలాబాద్ సుపరిచితుడు అయ్యాడు. మరియు తనకు తోచినంత సేవా కార్యక్రమాలు ఆదివాసి గుడాల్లో చట్టాలపై అవగాహన, నిరుద్యోగులకు వివిధ ప్రైవేట్ రంగాల్లో జాబ్ మేళా కంపెనీలతో నిర్వహించి ఉద్యోగాలు కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. రక్తదాన శిబిరాలు, ట్రాఫిక్ సమస్యలు, భూ కబ్జాదారుల పై ప్రత్యేక నిఘా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాడు.

అతడే అదిలాబాద్ సుపరిచితుడు ఎస్పీ అఖిల్ మహజన్...

**దత్తు (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ టౌన్**

## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

**300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్**

**రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం**

**సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్**

వాషింగ్టన్,మార్చి11(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం



కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967